ఈ పాఠము
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదివినారా?
త్వరలో
క్రొత్త సీరియల్ వస్తుంది!

# ఆంధ్రపత్రిక

The Andhra Patrika - Madras సంపుటం 45 సంచిక 344 FOUNDER: DESODHARAKA K. VAGESWARA RAO శుక్రవారం 20-3-1959 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

అమృతాంజనము
నొప్పులకు
దివ్యౌషధము

# నాగార్జునసాగరం తుంగభద్ర ప్రాజెక్టులకు అమెరికా ఆర్థిక సహాయం

భారతదేశంలో 14 నదీ లోయ ప్రాజెక్టులకు అమెరికా రు 100 కోట్లు ఋణంగానూ, గ్రాంట్లుగానూ ఇస్తున్న ఒప్పందంపై, ఢిల్లీలో అమెరికా రాయబారి బంకర్, భారతప్రభుత్వ జాయింట్ సెక్రటరీ సేన్‌గుప్త 19 తేదీన సంతకాలు చేశారు.

## మొత్తం 14 నదీలోయ పథకాలకు రు 100 కోట్లు మంజూరు

### ఒప్పందం పై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 18: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద 14 నదీలోయ అభివృద్ధిపథకాల అమలుకు సహాయంగా అమెరికా భారతదేశానికి 100,90,00,000 రూపాయలు మంజూరుచేసినది. ఈ 14 ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఓరిస్సా, బొంబాయి, రాజస్థాన్, బీహారు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ లోనివి.

ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగరానికి రు 9 కోట్లు, తుంగభద్రకు రు 3 కోట్ల 51 లక్షలు లభిస్తుంది.

ఈ సందర్భంలో జరుపుకొన్న ఒప్పందాలపై అమెరికా, భారతదేశాల ప్రభుత్వాల ప్రతినిధులు నేడు సంతకం చేశారు.

అమెరికా ఆ మొత్తంలో 94,96,00,000 రూపాయలు ఋణంగా ఇచ్చినది. తతిమ్మా మొత్తం గ్రాంటుగా ఇచ్చినది.

ఈ ఋణాన్ని 40 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి ఉన్నది.

'పబ్లిక్ లా 480, 665' క్రింద అమెరికానుంచి దిగుమతి చేసిన వ్యావసాయి కోత్పత్తి మూల్యాన్ని భారత ప్రభుత్వం రూపాయిలలో చెల్లించగా వారికి కొదవఖలు పడినదే ఈ మొత్తం. దీనిలో అధికభాగం 'పబ్లిక్ లా 480' క్రింద 1956 ఆగస్టు 29 న తేదీని జరుపుకొన్న ఒప్పందాన్నను సరించి భారతదేశం దిగుమతిచేసిన వ్యావసాయి కోత్పత్తి మూల్యమే. మూల్యం రూపాయలలో చెల్లించే పద్ధతిని భారతదేశం గోధుమలు, బియ్యం, ప్రత్తి, పాలపొడి, జొన్నాకు దిగుమతి చేసినది.

ఈ ఖర్చు ఈ ఉభయ దేశాలమధ్య ఒప్పందాలపై భారతప్రభుత్వం తరఫున ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్.సి. సేన్‌గుప్తా, అమెరికాప్రభుత్వం తరఫున ఇక్కడి అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ సంతకంచేశారు.

### కేటాయింపు వివరాలు

ఈ మొత్తాన్ని ఆయా నదీలోయ అభివృద్ధి పథకాలకు ఈ దిగువ పేర్కొన్న విధంగా కేటాయించారు:

| | | |
|---|---|---|
| రిహాండ్ | లక్షలు | 888 |
| శరావతి | ,, | 697 |
| చంబల్ | ,, | 1304 |
| హీరాకుడ్ | ,, | 464 |
| దామోదర్ | ,, | 1139 |
| మాహీ | ,, | 204 |
| కక్రాపూర్ | ,, | 802 |
| నాగార్జునసాగర్ | ,, | 899 |
| కోసీ | ,, | 778 |
| భద్ర | ,, | 687 |
| తుంగభద్ర | ,, | 851 |
| మహానది | ,, | 520 |
| కుందా | ,, | 763 |
| కొయినా | ,, | 1149 |
| మొత్తం | ,, | 10090 |

నీటి సరఫరా సౌకర్యాలు కల్పించడం ద్వారా వ్యావసాయికోత్పత్తి పెంపొందించడము, జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయడము ఈ పథకాల లక్ష్యాలు. వరదల నిరోధం, భూసారరక్షణం కూడా వాటివల్ల సాధ్యం అవుతవి.

రిహాండ్ పథకం అమలు 1961 లో పూర్తిఅవుతుంది. దానిక్రింద ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో 14 లక్షల ఎకరాల భూమి సాగుక్రిందికి వస్తుంది. దీ ద్వారా ఆహారోత్పత్తి సుమారు 8,5,000 టన్నులమేరకు పెరుగుతుంది. నాగార్జునసాగర్ క్రింద 20 లక్షల ఎకరాల భూమికిపైగా సాగు అవుతుంది.

నదీలోయ అభివృద్ధిపథకాల అమలుకు లోగడ అమెరికా సాంకేతిక సహకార కార్యక్రమంక్రింద 14 కోట్ల రూపాయలు మంజూరుచేసినది.

శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ ఇలాఅన్నారు: "ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ 14 నదీలోయ ప్రాజెక్టు ప్రాజెక్టులు పూర్తి అయినప్పుడు ఇండియాలో పంటల

(2 వ పేజీ చూడుడు)

## అమెరికా, పాకిస్థాన్ సైనిక సంధి

### సోవియెట్ ప్రతినిధివర్గం విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 19: "అమెరికా పాకిస్తానులు ఇటీవలజరుపుకొన్న సైనిక సంధి భారతీయులకు కోపం కలిగిస్తున్నది. అమెరికా ప్రభుత్వం ఏలాంటి హామీలు ఇచ్చినప్పటికీ ఈ సంధి సోవియెట్ యూనియన్‌కు విరుద్ధంగా జరుపుకొన్నది మాత్రమేకాదు, అంతకన్న కూడా పాకిస్తాన్, పొరుగున ఉన్న అఫ్ఘనిస్తాన్ భారతదేశాలకు విరుద్ధమైనది. ఇదే భారతీయుల ఆందోళనకు కారణం. దీనిని మేము అర్థం చేసుకొనగలుగుతున్నాం" అని ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న సోవియెట్ ప్రభుత్వప్రతినిధివర్గంవారన్నారు.

పత్రికా విలేఖరులతో న్యూఢిల్లీలో వారు ఇలా వివరించారు: "శాంతిరక్షణ సోవియెట్ ప్రభుత్వ ప్రధానలక్ష్యం. అయినప్పటికీ ఆసియాలో వైషమ్యం రగుల్కొల్పడానికి, అందులోనూ రహస్యసరిహద్దులలో పరిస్థితి విషమింపజేయడానికి అమెరికన్ దురాక్రమణదారులు కుట్రలుపన్నితే సోవియెట్ ప్రభుత్వం ఔదాసీన్యం వహించలేదు. శాంతికాముకులైన ప్రపంచ ప్రజలు దురాక్రమణదారులను ప్రతిఘటించి మరొక ప్రపంచ యుద్ధం సంభవించకుండా నిరోధించగలరని విశ్వసిస్తున్నాము. ఈ విషయంలో సోవియెట్ యూనియన్, చైనా, భారతదేశం తదితర శాంతికాముక దేశాలు ప్రధానమైన పాత్ర నిర్వహించవలసి ఉన్నది."

## సమితి సర్వదేశాల సహజీవనానికి ప్రతినిధి

### ఢిల్లీ సభలో హామర్‌షెల్డ్ ప్రసంగం: ఆసియా పర్యటనోద్దేశ్యాల వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18: "ఈ ప్రాంతం ఏ విధంగా వుందో, ఇక్కడి ప్రజలు ఏమి తలపోస్తున్నారో స్వయంగా తెలుసుకోవటానికే నేను ఇప్పుడు ఆసియా పర్యటనకు వచ్చాను," అని ప్రపంచరాష్ట్రాల సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్‌షెల్డ్ అన్నారు.

శ్రీ హామర్‌షెల్డ్‌కు నేడిక్కడ సత్కారం జరిగింది. ఆయనకు స్వాగతం పలుకుతూ శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఈ ప్రాంతంలో అశాంతికి ఆకరమైన స్థలాలు ఆయన మనస్సులో మెదులుతూ వుంటాయనీ, ఆయన శాకస్థవైషమ్యాలు తగ్గి, సహకారం పెంపొంది, కొరియా సురక్షితమై సర్వతోముఖాభివృద్ధికి సావకాశం కలుగుతుందని తమ ఆశ అనీ చెప్పారు.

శ్రీ హామర్‌షెల్డ్ తమ పర్యటన ఉద్దేశాన్నీ అనుభవాలనూ వివరిస్తూ ఇట్లా అన్నారు: ఆసియా ఏ విధంగా వుందో, ఇక్కడి ప్రజలు ఏమి తలపోస్తున్నారో స్వయంగా తెలుసుకోవటానికి ఇప్పుడు నేను వచ్చాను కాదు, సమితి అంటే ఎక్కడో న్యూయార్కులో లేదనీ, ప్రతిచోటా వున్నట్లే లెక్క అనీ నాచేతికైన విధంగా చూపటానికి కూడా నేను ఇట్లా వచ్చాను.

ఆగ్నేయాసియాలో ఈ నా పర్యటనవల్ల, రాజకీయులతో, పరిపాలనా వ్యవహారాలతో సంబంధమున్న వారికే కాక, ఇతరులలో చాలామందికి కూడా సమితి ఉనికిని గురించి బాగా తెలిసి వున్నట్లు నాకు విదితమయింది. ఇది నాకు చాలా సంతోషం కలిగించింది.

భారత నాయకులతో నా పరిచయాన్ని పెంపొందించుకోవటానికీ, ఆసియాలో పరిణామాలపట్ల మాకు కలిగిన అభిప్రాయాలు సరియైనవవునో కావో తెలుసుకోవటానికి, తిరుగు ప్రయాణంలో నేను ఢిల్లీ వచ్చాను.

సమితి మనుగడలో గడచిన మూడేండ్లు చాలా విశేషమైనవి. సమితి ఏ విధంగా ప్రవర్తించగలదో, కొత్త అవసరాలకు ఎట్లా స్పందిస్తగలదో ఈమూడేండ్లలో కనిపించింది. అంతర్జాతీయ సంఘర్షణల సందర్భంలో అంతర్జాతీయ చర్యలు తీసుకోవటం ఇంకా కొన్ని సందర్భాలలో జరిగి వుండవలసి వస్తోందన్న సంగతిని కూడా సమితి ఈకాలంలో వ్యక్తం చేసింది. ఏది ఎట్లావున్నా, సమితిఆ నేడు ఒకటివున్నది అనేభావం కలిగించింది. 1956 నాటి కోపనీయమైన సంఘర్షణలలో సమితి ఎవరి చేతులలోనూ కీలుబొమ్మ కాదనీ, అంతర్జాతీయ శాంతిని కాంక్షించే అంతర్జాతీయ భావానికి సమితి ప్రతినిధి అనీ ఋజువు అయింది. వివిధ ప్రయోజనాల మధ్య ఘర్షణ వచ్చినప్పుడు సిద్ధాంతాలలోనం నిలబడే శక్తి సమితికి కలదనికూడా స్పష్టం అయింది. సమితి ఏ ఒకరికో, ఏ ఒక ఆసియా నికో ప్రతినిధికాదు. సర్వదేశాల సహజీవన సిద్ధాంతానికి ప్రతినిధి, సమితి ఆయా దేశాలలోనూ, ఆ దేశాలన్నిటి మధ్యా కూడా న్యాయము, శుభము వుండాలని కోరుతుంది.

### ప్రధానితో భోజనం

శ్రీ హామర్‌షెల్డ్ ఈ మధ్యాహ్నం ప్రధాని శ్రీ నెహ్రూని కలుసుకొన్నారు. వారిద్దరూ కలిసి భోజనం చేశారు. శ్రీ కృష్ణమీనన్ కూడా వారిరువురితో కలిసి భోజనం చేశారు.

సాయంత్రం శ్రీ హామర్‌షెల్డ్ ఉపాంతంత్రి శ్రీ పంత్‌ను కలుసుకొని మాట్లాడారు.

## ఉత్తర కొరియాకు రష్యా సహాయం

మాస్కో, మార్చి 18: రష్యా, ఉత్తర కొరియాల మధ్య జరిగిన ఒక సాంకేతిక సహాయ ఒడంబడిక మీద నిన్న సంతకాలు పూర్తి అయినవి. దీని ప్రకారం 50 కోట్ల రూబుల్లు విలువగల వస్తుసామగ్రి సహాయము ఉత్తర కొరియాకు లభిస్తుంది.

ఉత్తర కొరియా తన వస్తువులను రష్యాకు ఎగుమతి చేయటం ద్వారా ఈ ఋణాన్ని తీర్చుకుంటుందని టాస్ ప్రకటించింది.

## న్యాయమూర్తుల నియామకంలో ప్రభుత్వ జోక్యం లేదు

### న్యాయసంఘం ఆరోపణలపై మంత్రి శ్రీ సేన్ ఖండన

### గత 8-9 ఏళ్లలో ప్రభుత్వ అభ్యర్థిని నియమించలేదని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18: సుప్రీంకోర్టులోను, హైకోర్టులలోను కొందరు న్యాయమూర్తులను నియమించడంలో ప్రభుత్వం వారి యోగ్యతకుగాక ఇతర విషయాలకు ప్రాధాన్యమిచ్చినదంటూ న్యాయసంఘం చేసిన ఆరోపణను న్యాయశాఖమంత్రి శ్రీ ఏ. కె. సేన్ నేడు లోక్‌సభలో ఖండించారు.

"ప్రభుత్వం గత 8-9 సంవత్సరాలలో ఎన్నడూ తన అభ్యర్థిని ఎవరిని హైకోర్టు న్యాయమూర్తిగా గాని, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కాని నియమించలేదని స్పష్టపరచవలసిన బాధ్యత నాపై ఉన్నదని శ్రీ సేన్ అన్నారు.

న్యాయశాఖ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ శ్రీ సేన్ న్యాయసంఘం ఆరోపణలను ఖండించారు.

కాగా, సత్వరమే న్యాయం జరిగేటట్లు చూడాలని న్యాయశాఖను వేడుచేయాలని తర్కించిన సభ్యులు విజ్ఞప్తి చేశారు. న్యాయసంఘం వివేచనాధారంగా న్యాయమూర్తుల నియామకాన్ని పలువురు సభ్యులు విమర్శించడం ఒక విశేషం.

శ్రీ సేన్ ఇలా చెప్పారు: "అధికారం చలాయిస్తున్న ప్రతీ న్యాయమూర్తులు నియామకంలో తన పలుకుబడి ఉపయోగించినదని న్యాయ సంఘం తన నివేదికలో అక్కడక్కడ కొన్ని ఆరోపణలు చేసినది. ఈ ఆరోపణలు సహేతుకమైనవని నేను అంగీకరించను.

"హైకోర్టు న్యాయమూర్తులను నియమించే సందర్భంలో భారత ప్రధాన న్యాయమూర్తికి స్థానిక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అభిప్రాయభేదం ఏర్పడిన పక్షంలో తప్ప హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల సూచనలనే అంగీకరించడం జరిగినది. కేవలం ఒక్క సందర్భంలో మాత్రం స్థానిక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచనను కాదని భారత

(2-వ పేజీ చూడుడు)

## ఏప్రిల్ నుండి రైళ్ల నడక వ్యవధి తగ్గింపు

### సుండల రైల్వేవినియోగదార్ల సభలో వెల్లడి

మద్రాసు, మార్చి 18: దక్షిణరైల్వే మండల రైల్వేవినియోగదార్ల సంఘం ఈనెల 16, 17 తేదీలలో ఇక్కడ జరిగింది. జనరల్ మేనేజరు శ్రీ ఎ.సి. ముఖర్జీ అధ్యక్షతవహించారు.

అధ్యక్షుడు సభ్యులకు స్వాగతంచెప్పి ఇటీవల దక్షిణరైల్వేలో రైళ్లు సకాలానికి నడుస్తున్నందుకు తీసుకున్న చర్యలను, గూడ్సుబళ్ళవేగము, వాగనుల సరఫరా మొదలైన విషయాలను వివరించారు.

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌తో సహా కొన్ని ప్రధానమైన మెయిల్, ఎక్స్‌ప్రెస్, పాసింజరు రైళ్లు నడిచే వ్యవధిని ఏప్రిల్ 1 నుండి తగ్గిస్తున్నట్లు జనరల్ మేనేజరు తెలియజేశారు.

## సహకార విధానాలపై విభేదాల సర్దుబాటుకు ఇందిరాగాంధి కృషి

### ఈ నెలాఖరున ఢిల్లీలో సహకార ఉద్యమ ప్రముఖుల సమావేశం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 19:— కాంగ్రెస్ అనుసరించ దలిచిన సహకార విధానాల సందర్భంలో తలఎత్తిన విభేదాలను సర్దుబాటు చేయటానికి శ్రీమతి ఇందిరాగాంధి సహకారోద్యమంలోని ప్రముఖుల సమావేశం ఒకటి ఏర్పరచబోతున్నారు.

ఈ నెలాఖరున జరుగనున్న ఈ సమావేశానికి ఆచార్య గాడ్గిల్, శ్రీ ఆర్. కె. పాటిల్, శ్రీ వి.ఎల్. మెహతా, శ్రీ రాజగోపాల్ నాయుడు, డాక్టర్ ఎస్. పి. పిళ్ళై ప్రభృతులను ఆహ్వానించారు.

### మండల కాంగ్రెస్ సంఘాలకు కార్యక్రమం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో నేడు మండల కాంగ్రెస్ కమిటీలకు 7 అంశాలతో కూడిన ఒక కార్యక్రమం అంగీకరించారు. (1) గ్రామ పంచాయతీల ఏర్పాటు. (2) సేవాసహకార సంఘాల స్థాపన (3) వ్యవసాయ కాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేయటం (4) ఖాదీ గ్రామోద్యోగి కమీషన్ కార్యక్రమాన్ని అమలు చేయుట (5) పాఠశాలలను ఏర్పాటు చేయుటం (6) పారు పుఉద్యమ ప్రచారం. (7) పాదయాత్రల ద్వారా ప్రజలతో సంబంధం పెట్టుకోవటం.

వచ్చే మూడు మాసాలలో ప్రతీ మండల కాంగ్రెస్ కమిటీకీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటానికి కూడా నిశ్చయించారు.

శ్రీయుతులు యు. ఎన్. ఢేబర్, ఎ. పి. జైన్ మొరార్జీదేశాయ్ శ్రీమన్ నారాయణ్ నేటిసమావేశంలో పాల్గొన్నారు.

పన్నులు వేయటంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ప్రాతిపదిక ధనం ఎక్కడా కేంద్రీకృతం కారాదన్నదేనని, ఎక్కువబ్బు వున్నవాళ్ళు పన్నులు ఎక్కువకడితే జాతికి ప్రయోజనం కలుగుతుందనీ శ్రీ దేశాయ్ కొందరి ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా తెలిపారట.

## 64 పరీక్ష కేంద్రాలలో ఒక్కుమ్మడిగా కలకత్తా విద్యార్థుల అఘాయిత్యం

కలకత్తా, మార్చి 18: నగరంలోని 64 కేంద్రాల్లోను ఇంటర్ మీడియట్ కెమిస్ట్రీ పరీక్ష జరుగుతూ ఉండగా, కాడీలు పరీక్షహాల్లోకి ప్రవేశించి, వాచర్లనుకొట్టి, పరీక్షాధికారులవద్దనుంచి జవాబుపత్రాలు గుంజుకొనిపోయారు. వీరు కిటికీలకు అమర్చబడిన గాజుతలుపులను బ్రద్దలుచేశారు.

ఈవిధంగా కాడీ చర్యలకు తలపడ్డ గుంపులో విద్యార్థులుగూడా వున్నారు. పరీక్షాపత్రం కఠినంగా ఉన్నదనిచెప్పి, అందుకు నిరసన తెలపటం కోసం వీరీ అఘాయిత్యానికి పాల్పడ్డారు.

మొత్తం 64 కేంద్రాలకు రెంటిలో తప్ప మిగతా అన్నిచోట్లా ఈ అల్లరి చర్యలు జరిగినట్లు విశ్వవిద్యాలయాధికారులు చెప్పారు.

ఈ కెమిస్ట్రీ పరీక్షకు మొత్తం 18 వేలమంది విద్యార్థులు కూర్చుంటున్నారు. నేటి కాడీచర్యలవల్ల దాదాపు 15 వేలమంది విద్యార్థులు దెబ్బతిన్నారు.

విశ్వ విద్యాలయ ప్రతినిధి ఒకరు పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, దాదాపు అన్ని కేంద్రాల్లోను ఇదంతా ఒకేసారి ఎలా జరిగిందో తెలుసుకోటానికి శక్యంకావటం లేదన్నారు. సెంట్ జాలియర్స్, కలకత్తా మదరసాల వద్ద మాత్రం యీ కాడీచర్యలు జరుగలేదు. కాని ఇదంతా ఏదో గూఢపుఠాణీగా జరిగినట్లు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నది.

పరీక్షకు కూర్చున్న విద్యార్థులు, నిరసన సూచకంగా విశ్వ విద్యాలయ ఆవరణంనుంచి ప్రక్కన వున్న కళాశాలకు పాగిపోయారు. బయటివారు గూడ చేరిన పెద్ద ముఠా ఒకటి చెయ్యూన్ మహిళా కళాశాలలోకి త్రోసుకుపోయారు.

గేటుకాపలావారిని తడబడ్రోసి, విద్యార్థినులు పరీక్షవ్రాస్తున్న హాల్లోకి వీరు జొరబడ్డారు. ఈ గుంపు విద్యార్థినుల వద్ద ఉన్న పత్రాలను అన్నిటినీ లాక్కున్నారు.

ఈ కాడీచర్యల మూలంగా విశేషంగా నష్టపడ్డది హజారాలోని మణీంద్ర కళాశాల. 7 వేల రూపాయల విలువగల యీ కళాశాల ఆస్తులను ప్రదర్శకుల ముఠా ధ్వంసంచేశారు.

పరీక్షలు రేపటినుంచి యథాప్రకారం జరుగుతాయని పరీక్షాధికారి నేటి సాయంత్రం ప్రకటించారు.

కలకత్తా విశ్వవిద్యాలయంలో ఇంటర్మీడియట్ సైన్సు, ఆర్ట్సుపరీక్షలకు ఈ ఏడు 55 వేలమంది విద్యార్థులు, విద్యార్థినులు కూర్చుంటున్నారు.

ప్రశ్నాపత్రాలు ఇచ్చిన కొద్దిసేపటికి కొందరు విద్యార్థులులేచి ప్రశ్నపత్రం కఠినంగా ఉన్నందుకు నిరసన తెలిపారని విశ్వవిద్యాలయ ప్రతినిధి చెప్పారు. ఈవిద్యార్థులు మొదటినుంచీ గూడా ఆగ్రహావేశంతో ఉన్నట్లు కనిపించారని వీరన్నారు.

పరీక్షల అధికారి డాక్టర్ యన్. సి. రాయ్ వీరిని కూర్చుండబెట్టి ప్రశ్నపత్రాలకు జవాబులు వ్రాయించటానికి తంటాలు పడ్డారు.

అంతకు ముందు సుంకేరణగొణ ధ్వనిగా ఉంటున్నది తరువాత వెంటనే పరిస్థితి కాడీ చర్యల్లోకి దిగింది. విద్యార్థులు అటూయిటూగా ఉరకలు పెట్టటం మొదలైన పనులు ప్రారంభించారు. ప్రశ్నపత్రం కఠినంగా ఉందని మొదట్లో నిరసన తెలిపిన వారు తోటి విద్యార్థులనుంచి జవాబుపత్రాలను లాక్కున్నారు. ఈ పరిస్థితి చూచి వాచర్లు ముందుకు వచ్చారు. కొనిగుంపు, వారిని పట్టుకొని బాదివేశారు.

అసలు యీ గొడవ, విశ్వవిద్యాలయ ఆవరణలోని పరీక్ష హాలుల్లో నే ప్రారంభమైంది. అయితే తరువాత వెంటనే అందినవార్తలనుబట్టి యిదేవిధమైన దృశ్యాలు దూరంలోని యితర పరీక్షాకేంద్రాల్లోనూ సాగిపోతున్నట్లు తెలియవచ్చింది.

### వైద్య కళాశాల విద్యార్థుల సమ్మె

కటక్, మార్చి 18: శ్రీ రామచంద్ర భంజ్ వైద్య కళాశాల విద్యార్థులు మూడురోజులుగా సమ్మె చేస్తున్నారు. ఆస్పత్రి సిబ్బందిగా పనిచేసేవారికి నెలకు వందరూపాయలు ఉచిత వేతనంగా యివ్వాలని కోరుతూ వీరీసమ్మె ప్రారంభించారు. వీరి కోర్కె తీర్చటానికి శక్తి లేదని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది.

## ఆకాశంలో 300 మైళ్ల ఎత్తున అణుపదార్థాల ప్రేల్పులు

### అమెరికా సాధించిన విశేషం

న్యూయార్కు, మార్చి 19: పోయిన సెప్టెంబరులో భూతలానికి 300 మైళ్ళ నైచాలా సార్లు రహస్యంగా అణుపదార్థం అమెరికా ప్రేల్చినట్లు ఇవ్వాళ ఒక పత్రిక ప్రచురించింది.

ఈ ప్రేలుళ్లవల్ల సైనిక రీత్యా, విజ్ఞానశాస్త్రం దృష్ట్యా చాలా విలువయిన సమాచారం తెలిసిందట.

ఈ సమాచారం అసమగ్రమూ, వివాదాస్పదమూ అయినప్పటికీ చాలా ఎత్తున ప్రేల్పులు జరపటం ద్వారా రాడార్, రేడియో పనిచేయకుండా బాగా ప్రతిబంధకం కలిగించవచ్చునని సూచనగా తెలుస్తోంది. ఖండాంతరక్షేపణులయిన అస్త్రాలకు ప్రతిగా జరిగే ఏర్పాట్లపైనా, దేశదేశాలమధ్య సమాచార ప్రసారంమీదా ఇప్పుడు విసిన అంశాల ప్రభావం చాలా [illegible] ఖచ్చితమైనదని తెలుస్తోంది.

ఆరోగ్యమే మహాభాగ్యము

తాను, యింత బలహీనతతో బాధపడనేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును, పొందదలచినచో, ఫల, పుష్ప, రసములతోను మూలికౌషధములతోను, తయారైన "నెర్వొటాల్" ఒక సీసాను వాడండి. సీసాఖరీదు రు. 5-75 మాత్రమే. నూటికి నూరుపాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొందినది.

ఇండియన్ మెడిసన్ హౌస్,
ఫోన్: 818. విజయవాడ-2

సొగసైన ముఖము

రాజా స్నో

సొగసైన ముఖము పొందుట సుకృతం. ఆ స్వాభావిక సౌందర్యాన్ని మరింత మెరుగు పెట్టునవి—

"రాజా స్నో"
"రాజా టాల్కం పౌడర్"

టాల్కంపౌడర్




Use RAJA KASTURI SOAP for luxury Bath
RAJA BAR SOAP for easy washing.
MFRS: MANYAM & CO., BANGALORE-3
GP.

## గంటల పంచాంగం

విలంబినామ సం॥ ఫాల్గున శు॥ దశమి 1959 సం॥ మార్చి 20 శుక్రవారం శు॥ దశమి 10-44 పునర్వసు 6-39 వర్జ్యం 14-44 ల 16-21 కు.

శు॥ ఏకాదశి మార్చి 21 శనివారం శు॥ ఏకాదశి 10-18 భుజ్యమి 6-58 వర్జ్యం 19-24 ల 20-58 కు.

ఆంధ్రపత్రిక

ఉచిత సలహాలు సిఫారసులు

సకల శుభప్రదమగు దేవ మహాయంత్ర కవచ మొకటి మీ పేరుతో

[illegible] దేవతల కవచము లెస్తాడు

(మహాఆదరము)

విలంబినామ సం॥ ఫాల్గున శు॥ దశమి

శుక్రవారం

## మన ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్ తృణకాష్ఠజల సమృద్ధమైన రాష్ట్రం. ప్రజలకూ, ప్రభుత్వానికీ తగిన శ్రద్ధాసక్తులు వుండాలేగాని రాష్ట్రాన్ని ఎంతైనా అభివృద్ధి చేసుకోవచ్చు. ప్రజల శ్రద్ధాసక్తుల విషయంలో అంతగా సందేహించవలసిన పనిలేదు. ఎక్కడ ఏ చిన్న జలాశ్రయం కనుపించి దానికింద ఏ రారెడు భూమి లభించినా తనకై తానే అవసరమైన ఏర్పాట్లు చేసుకొని సేద్యంచేసేవరకూ విశ్రమించని మనస్తత్వం మన తెలుగురైతుది. అందుచేత అతడు సేద్యంచేసే భూములకు ప్రభుత్వం శ్రద్ధ వహించి పుష్కలంగా నీటి పారుదల సౌకర్యం కలిగించిన నాడు అతడు మరింతగా ఉత్సాహపడతాడో ఊహించవచ్చు. ఇప్పటికే మనరాష్ట్రం ఆహార ధాన్యాలు దండిగా పండించి తన అవసరాలు తీర్చుకొని ఇతర రాష్ట్రాల ఆహారావసరాలను కూడా కొంతవరకు తీర్చగలుగుతున్నది. మనకున్న నదీజలాలను సంపూర్తిగా సద్వినియోగానికి తెచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఒక్క దక్షిణాపథానికే గాక యావద్భారతదేశానికీ ప్రముఖ ధాన్యాగార మయ్యేమాట వాస్తవం.

అయితే, ఈ నదీజలాలను సద్వినియోగానికి తీసుకురావడంలోనే విపరీతమైన కాలహరణం జరుగుతున్నది. నిర్మాణం ప్రారంభించిన ప్రాజెక్టుల విషయంలోనూ, ప్రారంభించవలసిన బాటి విషయంలోనూ కూడా ఈకాలహరణసమస్యనే ఎదుర్కోవలసి వస్తున్నది. శీఘ్రగతిని ఆహారసమస్యా పరిష్కారం సాధించదలచిన ఏ ప్రభుత్వమూ అధికాహారోత్పత్తికి సహాయపడే ఏ చిన్నపెద్ద ప్రాజెక్టుల విషయంలోనూ ఇంత జాప్యంసహించదు. విదేశీద్రవ్య అభావంవల్లనో, ఉక్కుకొరతవల్లనో ఈ జాప్యం తప్పకపోవడం దేశదురదృష్టమనే చెప్పాలి.

మొన్న రాష్ట్రశాసనసభలో నీటిపారుదలశాఖ ఖర్చుల మంజూరుకోరుతూ మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు నాగార్జునసాగరం ప్రాజెక్టు పనులు అతివేగంగా సాగిపోతున్నవనీ, కుడి ఎడమ కాలువల నిర్మాణంకూడా బాగా జరుగుతున్నదనీ, దాదాపు30వేల మంది కార్మికులుపనిచేస్తున్నారనీ మాత్రమే అన్నారుగాని, విదేశీ ద్రవ్యాభావం వల్ల దాని నిర్మాణంలో అడుగడుగునా ఎదుర్కోవలసి వస్తున్న అవాంతరాల విషయం ప్రస్తావించలేదు. అదే విధంగా తుంగభద్ర ఎగువ కాలువనిర్మాణానికి ఏర్పడుతున్న అడ్డంకుల ప్రసక్తీ తేలేదు. కేంద్రప్రభుత్వం ఈ ఎగువ కాలువ పథకం ఆచరణకు ఇంకా ఎంతకాలానికిఅనుమతిఇస్తుందో, వంశధార ప్రాజెక్టు పరిశీలన ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియదు. తెలంగాణాకు ప్రధానమైన పోచంపాడు ప్రాజెక్టు సంగతి ఇదేవిధంగా వున్నది. కొత్తగా ప్రారంభం కావలసిన ప్రాజెక్టుల విషయం ఈవిధంగా వుంటే సులభంగా నీటిపారుదల సౌకర్యాలవిస్తరణకు సత్వరమే సహాయపడగల కృష్ణాబరాజ్ అభివృద్ధి వ్యవహారం కూడా ఇందుకు ఏమాత్రం భిన్నంగాలేదు. ఈ ప్రాజెక్టు తూములకు పెద్దతలుపులు అమర్చితే కృష్ణా గుంటూరు జిల్లాలలో మరో లక్ష ఎకరాలకు అదనంగా నీరు సప్లయి చేయడానికి వీలవుతుంది. బరాజ్ ప్రారంభోత్సవం జరిగి ఏడాది పూర్తి అయినా దానికి కొత్తతలుపులు మాత్రం ఏర్పడలేదు. కేంద్రప్రభుత్వం ఇప్పటివరకూ ఉక్కు సప్లయి చేయకపోవడమే కారణమన్నారు. ఉక్కుసప్లయిగాక ఈ ఒక్క ప్రాజెక్టు కాదు, రాళ్లపాడు, భైరవానితిప్ప ప్రాజెక్టుల పనికూడా ఈ మధ్య ఆగిపోయింది. కృష్ణాబరాజ్‌కనికేటాయించిన వెయ్యిటన్నుల ఉక్కుసప్లయి విషయంలో కూడా కేంద్రప్రభుత్వం మాట నిలుపుకోలేక పోయింది. ఇది విచారకరమైన విషయం.

పెద్దవీ చిన్నవీ అనేక నదులున్న మనరాష్ట్రంలో ఒక్కొక్క నదినే తీసుకొని దానిపై నిర్మించదగిన ప్రాజెక్టులన్నిటినీ చేర్చి సమగ్ర పథకాలను రూపొందించుకోవడం అవసరం; బెంగాల్ బీహారులలో ప్రవహించే దామోదర నదినీ, దాని ఉపనదులనూ చేర్చి కేంద్రం ఇదేవిధంగాఅభివృద్ధిచేసింది; చేస్తున్నది. ఇలాంటిపథకమే, ఒకదాన్ని కృష్ణానదీలోయఅభివృద్ధికితయారుచేశారు. సిద్దేశ్వరం, పులిచింతల మొదలైనవి దీనిలో భాగాలే. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణంలోనే ఇంత విలంబనం జరుగుతుంటే, మిగతావాటి ఆచరణ ఇంకెప్పటికో!

## సంఘ సంక్షేమ కృషి

### నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, మార్చి 18: ప్రజాజీవితంతో ప్రత్యక్ష సంబంధంగల పంచాయతీలు, సహకారసంఘాలు, యింకా ఈవిధమైన యితర కార్యకలాపాలలో శ్రద్ధతీసుకొని పనిచేయవలసినదిగా శ్రీ నెహ్రూ, సాంఘిక సంక్షేమశాఖ కార్యకర్తలను కోరారు.

ఎవరో యెక్కడ కొంచెము అక్కడ కొంచెము చెయుటంతో తృప్తి చెందకుండా, చేసే పనిని ఒక విశాల ఉద్యమంలో భాగంగా భావించి, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వీరు సూచించారు.

విజ్ఞాన భవనంలో ఏర్పాటైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలుల పంచమ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధాని పైవిధంగా తెలియజేశారు.

గ్రామాల విషయంలో యింకా ఎక్కువ శ్రద్ధతీసుకోవాలని చెపుతూ, ముఖ్యంగా సేవా సహకార సంఘాలకు కావలసిన స్త్రీలకు శిక్షణ యివ్వటానికి యీ మండలులు పూనిక వహించవలసి ఉంటుందని శ్రీ నెహ్రూ తెలిపారు.

'సాంఘికసంక్షేమానికి వేరేప్రభుత్వశాఖను పెట్టడం నాకు యిష్టంలేదు. విచ్ఛిన్నకృషిప్రధానమైనసాంఘికసంక్షేమాన్ని ఒక నియమబద్ధమైన పద్ధతిలో పెట్టటంవల్ల పని జరుగదు. సాంఘిక సంక్షేమ కృషి, విశృంఖలమైన పద్ధతిలోనూ, అధికారుల సహాయంతో అనధికారులు పూనుకున్నప్పుడు, జయప్రదంగా కొనసాగించే వీలుంది. విచ్ఛిన్న, సేవా సంస్థలకు ప్రభుత్వ వ్యవస్థకు మధ్య సన్నిహిత సంబంధము పరిపూర్ణ సహకారము విధిగా ఉండాలి' అని శ్రీ నెహ్రూ చెప్పారు.

# చిన్న నీటివనరులపై ఇంకా ఎక్కువ శ్రద్ధ అవసరం

## శాసనసభలో పలువురి సూచన

### అంచనాల, అకౌంట్ల సంఘాలను ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తున్నదని విమర్శ

హైదరాబాదు, మార్చి 18: అంచనాలసంఘం, పబ్లిక్ అకౌంట్స్‌సంఘం చేసిన విమర్శలపట్ల ప్రభుత్వం చూపవలసినంత శ్రద్ధ చూపటంలేదని నీటిపారుదలపద్దుపై నేడు చర్చలో పాల్గొన్న సభ్యులు పలువురు విచారం ప్రకటించారు. చిన్న తరహా పథకాలను అమలుచేయడంవల్ల తక్కువ కాలంలో ఎక్కువప్రయోజనం పొందవచ్చునికూడ పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

నెల్లూరుజిల్లాలోని కావలి కనుపూరు కాలువ పథకానికి కేంద్రం నుంచి అనుమతి తీసుకొని రాగలిగితే ఎకరానికి రు 150 ల చొప్పున సొమ్ము ఇవ్వడానికి రైతులు సిద్ధంగా వున్నారని శ్రీ వి. కోదండ రామిరెడ్డి (కాంగ్రెసు) చెప్పారు. ఒకకోటి యాభైలక్షలతో మూడు సంవత్సరాల్లో నిర్మించగలిగిన ఈ ప్రాజక్టువల్ల 40 వేల ఎకరాలు సాగు అవుతాయనీ, 15 వేల టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగలదనీ శ్రీ కోదండ రామిరెడ్డి అన్నారు.

శ్రీ అనం సంజీవరెడ్డి (కాంగ్రెసు) పాణ్యాల ప్రాజక్టు ప్రాధాన్యతా ప్రస్తావించారు. నాగార్జున సాగరం ఎడమ కాలువను చింతలపూడి వరకు పొడిగించడం అవసరమని శ్రీ కృష్ణాపకారం (ప్రజాపార్టీ) అన్నారు.

శ్రీ జి. యల్లమందారెడ్డి (కమ్యూనిస్టు) చర్చను ప్రారంభిస్తూ ఇల్లా అన్నారు. "వంశధార, పోలంపాడు ప్రాజెక్టులు అమలు జరగాలి. నాగార్జున సాగర్ రెండవదశలో తమకు సంబంధం లేదనే కేంద్రం అనటం న్యాయంకాదు. తుంగభద్ర పథకమును విభజించి, కటాయింపు తగ్గించటం సమంజసం కాదు.

ప్రాజెక్టులకు కేటాయించిన ధనంలో సాల్లవవంతు కూడ ఖర్చు కావటంలేదు. దుబారా కనిపిస్తోంది. కడప-కర్నూలుకాలువ విషయంలో అంచనాల సంఘం చేసిన విమర్శలు పరిశీలింపతగ్గవి."

శ్రీ పి. పార్థసారథి (కాంగ్రెసు) చిన్న నీటివనరులపై ఎక్కువ శ్రద్ధ చూపించాలన్నారు. మాగూరు పేట ప్రాజక్టు నిర్మాణమునకు పూనుకోవాలని కోరారు.

శ్రీ పుతుంబాక శ్రీరాములు (కాంగ్రెసు) పేదకొండూరు కాలువ పథకాన్ని అమలుజరపటం అవసరం అని చెప్పారు. నీటిపారుదల మండలులను సలహా సంఘాలుగా మార్చి శాసన సభ్యులకు అవకాశం లేకుండా చేయటం విచారకరం అన్నారు.

శ్రీ బి. వి. శివయ్య (కాంగ్రెసు) మంచినీటి సరఫరాకు కూడ ఉపయోగించే గుంటూరు కాలువ పథకమును అధికాహారోత్పత్తి పథకాలలో చేర్చి అయినా అమలు జరపాలని కోరారు.

శ్రీ యం. రాజేశ్వరరావు (డెమొక్రట్) ఇల్లా అన్నారు: "నీటి పారుదల పథకాల అమలులో చాల అక్రమాలు జరుగుతున్నాయి. పబ్లిక్ అకౌంట్సు సంఘం డబ్బు దుర్వినియోగం అయిన ఉదాహరణలను చూపింది. గుంటూరుకాలువ విషయంలో ప్రజలెంతో ఆందోళన చెందుతున్నారు. సిద్దేశ్వరానికి నీళ్లు చాలవనే భయంతో ఈ ఆలస్యం చేస్తున్నారా? గుంటూరు, ఎర్రకాలువమురుగుపారుదల పథకాలుకూడ తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలను చూపించేవే. ప్రభుత్వం ప్రాజక్టుల ప్రయోజన పరిశీలనమండలిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది."

శ్రీ వి. వెంకటరెడ్డి (కాంగ్రెసు) కర్నూలు కడప కాలువకు కొంతదూరం కరకట్టవేసి కొంతవెయకపోవడం వల్ల వేయనిచోట భూములు మునిగిపోతున్నాయన్నారు.

శ్రీ మేకా బోటిరెడ్డి (కాంగ్రెసు) కైకుంతపురం పంపింగ్ స్కీముకు, సీతానగరం లిఫ్టు ఇరిగేషన్ స్కీముకు అనుమతి ఇప్పించాలని కోరారు.

శ్రీ కొండలరావు (కాంగ్రెసు) వరద నివారణ పథకాలను సత్వరం అమలు జరపాలనిసూచించారు. ఖమ్మంజిల్లాలో మున్నేరు ప్రాజక్టు కడితే నాగార్జున సాగర్ మూడవదశలో ప్రయోజనం పొందే ప్రదేశాలకు ఇప్పుడే లాభం చేకూరుతుందని అన్నారు.

శ్రీ కే. నరసింహారెడ్డి (కమ్యూనిస్టు) తెలంగాణాలో నూటికి 18 వంతులు మాత్రమే నీటివనరులు వున్నాయనీ, బాగుచేయవలసిన చెరువులు, కాలువలు అనేకం వున్నాయన్నారు.

శ్రీ రంగనాథరావు (కమ్యూనిస్టు) కూడ ప్రసంగించారు.

## లోక్‌సభనుంచి సోషలిస్టుల నిష్క్రమణ

న్యూఢిల్లీ, మార్చి 19: ఉత్తర ప్రదేశ్ శాసన సభలో సోషలిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ నిన్నటి రోజున సభ్యులు లోక్ సభనుంచి బయటికి వెళ్లిపోయారు.

## 300 ఎకరాల్లో సహకార సేద్యం

### ప్రజుంత్వానికి ఆదోని వర్తక ప్రముఖుని వాగ్దానం

మద్రాసు, మార్చి 18: ఆదోని వర్తక ప్రముఖులు శ్రీ టి. జి. లక్ష్మయ్య సెట్టి ప్రభుత్వ అధిక ఆహారోత్పత్తి కృషిలో సహకరించదలచి సహకార సేద్యము నిమిత్తం మూడు వందల యకరాల వదలదలచినట్లు ఆంధ్ర ప్రదేశ్ సహకారశాఖ మంత్రికి వ్రాశారు.

ఇందు నిమిత్తం ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని, సహకార సేద్యానికి సంబంధించిన భోగట్టాను తనకు తెలియజేయాలని కూడ శ్రీ లక్ష్మయ్యసెట్టి ప్రభుత్వాన్ని కోరారు.

నాగపూర్ తీర్మానాన్ని అమలు జరిపే విషయమై ప్రభుత్వం శ్రద్ధ వహిస్తే గ్రామాల్లో నివసించే వందలకొద్దీ యకరాల ఇష్యదలనిచ్చేందుకు సిద్ధంగా వున్నారనీ తాము మరో యాభై యకరాల ఇష్యదలనిచ్చేటట్లు బొంతలపల్లి వాస్తవ్యులు శ్రీ మల్లారి శ్రీ నారాయణరెడ్డి ఇటీవల వ్రాశారనీ వున్నారు. శ్రీ నారాయణరెడ్డి మూడేళ్ళుగా రెండువందల ఎకరాలను 28 కుటుంబాలకు పంచి సహకారసేద్యం ప్రయోజనకరమైందని నిరూపించారు.

## ఈ సెలాఖరున పాశ్చాత్య విదేశాంగ మంత్రుల సభ

### ఆమోదయోగ్యమైన విధానం అవసరమని మాక్మిలన్ సూచన: కెనడా ప్రధానితో చర్చలు

అటావా, మార్చి 18: బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, పశ్చిమజర్మనీ విదేశాంగమంత్రుల సమావేశాన్ని మార్చి 31, ఏప్రిల్ 1 తేదీల్లో వాషింగ్టన్‌లో జరుపదలచినట్లు అధికారవర్గాలవారు నేడిక్కడ ధృవపరిచారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ యీ వుదయం ఇక్కడ మాట్లాడుతూ, సోవియట్ యూనియన్, పాశ్చాత్య దేశాల మధ్య తీవ్ర విభేదాలు ఇంకా అట్లాగే వున్నాయని తెలియజేశారు.

ఐతే ఈ విషయంలో రాయబారాలు జరగాలనే విషయంలో మాత్రం ఇప్పుడు అంతా అంగీకరించారని వీరు అన్నారు.

'ఇదంత తేలిగ్గా త్రోసివేయదగింది కాదు. దీనివల్ల గొప్ప ప్రయోజనం చేకూరుతుంది.

ఇప్పుడిక జరుగవలసింది, మిత్రదేశాల భారంతా కూర్చొని అందరికీ ఆమోదయోగ్యమైన ఒక విధానాన్ని రూపొందించటం, దాన్ని ఖరారు చేయటం" అని బ్రిటిష్ ప్రధాని చెప్పారు.

క్రిందటివారం పారిస్, బాన్‌లో తాము జరిపిన సంతానాలు మంచి ప్రోత్సాహకరంగా నడిచాయనీ, అటావా, వాషింగ్టన్ పర్యటనలు, పాశ్చాత్య దేశాల సమైక్య అభిప్రాయాన్ని పటిష్టంచేసి ధృవపరచటానికి తోడ్పడతాయనటంలో సందేహము లేదనీ శ్రీ మాక్మిలన్ తెలిపారు.

'మనమంతా సమైక్యంగా వ్యవహరిస్తేనే రాయబారాలు వెంటనే కొనసాగించేందుకు కావలసిన బలం మనకు లభిస్తుంది' అని వీరు తెలియజేశారు.

శ్రీ మాక్మిలన్ నేటి ఉదయం యిక్కడికి రావటంతో జేతమ మాస్కో, పారిస్, బాన్ పర్యటనలను గురించి, అధినాయక సమావేశానికిగల అవకాశాలను గురించి కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్‌తో చర్చలు ప్రారంభించారు.

శ్రీ మాక్మిలన్‌తోపాటు విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ గూడా వచ్చారు. ఈచర్చలలో పాల్గొనవలసి ఉన్న కెనడా విదేశాంగమంత్రి శ్రీ సిడ్నీస్మిత్ మృతికి బ్రిటిష్ ప్రధాని సంతాపం తెలిపారు. కెనడా విదేశాంగశాఖను ప్రధాని శ్రీ డీఫెన్‌బేకర్ స్వీకరించారు.

శ్రీ మాక్మిలన్ కాపెట్టిన విందులో చాలా దూరప్రయాణం చేసివచ్చినప్పటికీ మంచి హుషారుగానే కనిపించారు. తనతోను శ్రీ డిఫెన్‌బేకర్‌తోను కలిసి ఫోటో తీయించుకొనటంకోసం శ్రీ లాయిడ్‌ను వేదికమీదకు ఆహ్వానిస్తూ రండి, మిమ్మల్ని మైకెపంపుతున్నాము, అని నవ్వుతూ అన్నారు.

### మాక్మిలన్‌తో అడెనౌవర్ ఏకీభావం

బాన్, మార్చి 18: శాంతి సాధించటంకోసం రష్యా రాయబారాలు కొనగించటానికిగాను క్రిందటివారం బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో జరిపిన చర్చల్లో తమకు ఏకాభిప్రాయం కుదిరిందని పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ డాక్టర్ కొనరాడ్ అడినౌవర్ చెప్పారు.

దీనిని సాధించినపిమ్మట అధినాయక సమావేశం జరుగుతుందన్నారు.

## తూర్పు జర్మనీ రష్యా ప్రమేయం పెట్టుకోదు: కృష్చేవ్ హామీ

బాన్, మార్చి 18: జర్మనీ రెండు పక్షాలుకలిసి ఒక శాంతిసంధిని కుదుర్చుకొని, విదేశీ సైన్యాలు వైదొలగినప్పుడు, తూర్పు జర్మనీ వేరే రాజకీయ విధానాన్ని నిర్ణయించుకొన్నప్పటికీ, రష్యా యిక ప్రమేయం పెట్టుకోదని శ్రీ కృష్చేవ్ చెప్పినట్లు పశ్చిమ జర్మనీ ప్రతిపక్ష వర్గం ఉపాధ్యక్షుడు ఆచార్య కార్లో స్మిడ్ చెప్పారు.

మొత్తం జర్మనీ అంతటలోను, పశ్చిమరాజ్యాలు శాంతిసంధిని కుదుర్చుకోనిపక్షంలో, సోవియట్ యూనియన్, విడిగా తూర్పు జర్మనీ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌లో అల్లాంటి సంధి ఒకటి చేసుకొంటుందనీ, ఎవరూ తమను అడ్డగించలేరనీ శ్రీ కృష్చేవ్ స్పష్టం చేసిఉన్నట్లు వీరు తెలియజేశారు.

## న్యాయమూర్తుల నియామకం

(1 వ పేజీ తరువాయి

ప్రధాన న్యాయమూర్తి సూచలను అంగీకరించడం జరిగినది.

### అక్రమాలు జరుగలేదు

"హైకోర్టులలోగాని, సుప్రీంకోర్టులోగాని న్యాయమూర్తులను నియమించడంలో అక్రమాలు కాని అనాచిత్యాలు ఎన్నడూ జరుగలేదు. అక్రమంగా జరిగిన నియామకం ఒక్కటి అయినా న్యాయసంఘం పేర్కొన నందుకు చింతిస్తున్నాను."

న్యాయశాఖ మంత్రికి అడ్డువచ్చి, న్యాయ సంఘం విమర్శ నిరాధారమైనదని బుజువు పరచమని శ్రీనాథ్ పాయ్ (పి. ఎస్. పి.) కోరినారు.

శ్రీ సేన్ ఇలా అన్నారు: "న్యాయ సంఘం ఇదమిత్థమని ఒక్క సందర్భం అయినా పేర్కొనలేదు. అలాంటప్పుడు ఇదమిత్థంగా ఆ ఆరోపణలను ఖండించడం సాధ్యంకాదు. ఆరోపణల వలెనే ఖండన కూడా స్థూలంగా ఉండక తప్పదు."

### ఇతరపదవులకు న్యాయమూర్తుల నియామకం

ఉద్యోగంనుంచి విరమించుకొన్న న్యాయమూర్తులనుకాని, ఉద్యోగంలో ఉన్న న్యాయమూర్తులను కాని ప్రభుత్వం క్రింద ఇతర ఉద్యోగాలకు నియమించరాదనే సూచన అంగీకరించడానికి న్యాయశాఖ మంత్రి నిరాకరించారు.

ఈ సందర్భంలో శ్రీ సేన్ ఇలా చెప్పారు. "యోగ్యులైన న్యాయమూర్తులను దేశంకోసం ఇతర విధాలుగా ఉపయోగించి వారివల్ల అధికమైన ప్రయోజనం పొందడానికి అవకాశాలు ఉన్నట్లయితే, చట్టరీత్యా వారికి శక్తి సామర్థ్యాలను అవిధంగా ఉపయోగించడానికి వీలులేకుండా చేయడం చాలా తప్పు.

ఏ ఉద్యోగానికి అయినా న్యాయమూర్తులను నియమించడంలో వారి సామర్థ్యత యోగ్యత మాత్రమే పరిగణించి ప్రభుత్వం నిర్ణయం జరుపుతుంది. ప్రభుత్వం విధానం అదే.

"కలాంటి నియామకాలలో ప్రభుత్వం తనకు ఇష్టమైనవారిని ఎన్నుకొనదు. దీనికి అమెరికాలో భారతరాయబారిగా బొంబాయి మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎమ్. సి. చాగ్లా నియమకం తార్కాణం. శ్రీ చాగ్లా ఎన్నిక ప్రభుత్వానికి తలవంచిన పని కాదు."

న్యాయశాఖ పద్దులను లోక్‌సభ ఆమోదించినది.

# మూడేళ్లలో హరిజన హాస్టళ్లన్నీ స్వాధీనం

## సాంఘిక సంక్షేమ మంత్రి ప్రకటన: పద్దుకు ఆమోదం

హైదరాబాదు, మార్చి 18: జిల్లాల్లో అనుభవజ్ఞులైన డిప్యూటీ కలెక్టరుహోదాగలవారిని సంక్షేమఅధికారులుగ నియమించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఇవ్వాళ శాసన సభలో వెల్లడించారు. మూడేళ్లలో హరిజన హాస్టళ్లన్నీ ప్రభుత్వం వశం చేసుకుంటుందని చెప్పారు.

సాంఘిక సంక్షేమశాఖా పద్దుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ మంత్రి ఇంకా ఇల్లా అన్నారు:

"హరిజనులకు, గిరిజనులకు, విముక్త జాతులకు వారు పైకి రావటానికి అన్ని సౌకర్యాలు కలిగించి కృషి చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. వారి ఆర్థిక అభ్యున్నతికోసం ఇచ్చిన భూములను సాగు చేసుకోలేకుండా వున్నారు. అందువలన వారికే ఇంకా భూమిఇస్తే అధికోత్పత్తి కార్యక్రమం దెబ్బతింటుంది. శాసనాలల్లో నుండు రిజర్వు స్థానాలకు అభ్యర్థులను తీసుకున్న తరువాత ఇతర స్థానాలకు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. కళాశాలల్లో ప్రవేశమునకు హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి కనీస మార్కుల ప్రసక్తి లేదు. అల్లాంటప్పుడు రెండు మూడు సార్లు తప్పినవారికి కూడ ప్రవేశం ఇప్పించాలనటం సబబుకాదు.

మూడు సంవత్సరాల్లో హరిజన విద్యార్థి వసతి గృహాలన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ నిర్ణయం రంగారావు కమిషను సిఫారస్సులకు అనుగుణంగా జరిగింది. ఈ సంఘంలో సర్వశ్రీ మార్కయ్య, రాజేశ్వరరావు, పద్మనాభం, పద్మనాభులు గ వున్నారు. వసతి గృహాల్లో తప్పిన విద్యార్థులు ఆగస్టుబరుమాసం వరకు నిలకింపే అవకాశం కల్పిస్తాం. వీటికి గ్రాంటుకూడ హెచ్చిస్తాం."

"గిరిజన వాణిజ్యసంస్థ కొన్నిచోట్ల రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాలకు విస్తరింప జేస్తాం. ఈ ప్రాంతాలలో రోడ్లనిర్మాణానికి రు 71 లక్షలు కేటాయించాం. కృష్ణా నదిపై పడమటిలోయలవారి కోసం ఒక వంతెన నిర్మించాలని అడుగుతే ఇవ్వకపోవడం బాధాకరం. వీర్పడుతుంది. హరిజనులకు గిరిజనులకు ఇళ్లనిర్మాణం కోసం ఉదారంగ సహాయం చేస్తున్నాం. ఈ సంవత్సరం 80 కొత్త విద్యాలయాలు తెరవాలి. వచ్చే ఏడు 15 పాఠశాలలు పెడతాం. అంతర్వివాహాల విషయంలో ప్రభుత్వం ఎవరినీ బలవంతం చేయలేదు. చేయజాలదు. హరిజనులను దేవాలయాలకు పూజారులుగ నియమించే సూచన యోచించతగింది."

మంత్రి సమాధానం ఇచ్చిన తరువాత రు. 2,88,11,800 ల ఖర్చును శాసనసభ ఆమోదించింది.

## ఆసియా ఉత్పత్తి అభివృద్ధి మహాసభ

### అధ్యక్ష పదవికి భారత ప్రతినిధి ఎన్నిక

టోకియో, మార్చి 18: ఆసియా ఉత్పత్తి అభివృద్ధి మహాసభ నేడు ఇక్కడ ప్రారంభమైనది. సంయుక్త అధ్యక్షులుగా ఎన్నికైనవారిలో భారత ప్రతినిధి ఒకరు. ఈ మహాసభ మూడు రోజులపాటు సాగుతుంది.

ప్రారంభ సమావేశానికి భారత ప్రతినిధి డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ అధ్యక్షత వహించారు. ఆసియా లో ఉత్పత్తికి పెంపొందించే ఉద్యమాన్ని బలపరచవలసిన అవసరం అధికమని సూచిస్తూ, మహాసభ దానికి తోడ్పడగలదని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉద్యమ సాఫల్యానికి పాల్గొనేదేశాలు, యజమానులు, కార్మికులు ప్రజలు కూడా సంపూర్ణంగా సహకరించి కృషిచేయాలని ఆయన అన్నారు. జపాన్ ఉత్పత్తి అభివృద్ధి కేంద్రం తనంతటతానుగా ఈ మహాసభ ఏర్పాటుచేయ పూనుకొనడాన్ని డాక్టర్ లోకనాథన్ అభినందించారు.

మహాసభలో పాల్గొంటున్న దేశాల ప్రతినిధులకు జపాన్ ప్రధాని శ్రీ నొబుసూకే కిషి స్వాగతమిచ్చారు. ఆఫ్ఘనిస్తాన్, బర్మా, కాంబోడియా, సింహళం, ఫార్మోజా, భారతదేశం, ఇండోనీషియా, లావోస్, మలయా, నేపాల్, పాకిస్తాన్ ఫిలిప్పీన్స్, తాయిలాండ్, దక్షిణ వియత్‌నాం, జపాన్ దేశాలు ఈ మహాసభలో పాల్గొంటున్నవి.

భారతదేశానికి ఢిల్లీలోని జాతీయ ఆర్థిక పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. ఎస్. లోకనాథన్, జాతీయ ఉత్పత్తి అభివృద్ధి మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ హరిదేవ్ శారీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఉత్పత్తికి పెంపొందించడం ద్వారా ఆసియాలోని ఆర్థిక పరిస్థితులు అభివృద్ధిపరిచే నిమిత్తం ప్రపంచదేశాలు గడించిన విజ్ఞానాసంపదలను క్రోడీకరించడం ఈ మహాసభ లక్ష్యం.

## ఆంధ్ర ప్రాజెక్టులకు అమెరికా సహాయం

(1 వ పేజీ తరువాయి)

అభివృద్ధికి ఇవి మిక్కిలి తోడ్పడగలవనీ, శీఘ్రగతిని విస్తృతమవుతున్న ఇండియా పారిశ్రామిక రంగానికి ఇంకా విద్యుచ్ఛక్తిని ఇవి సప్లయి చేయగలవనీ భావిస్తున్నాను. ఇండియా అభివృద్ధి కార్యక్రమంపట్ల మా ప్రభుత్వం శ్రద్ధ చూపుతూనే ఉన్నదనడానికి ఇదే మరొక నిదర్శన. అందుకు నా సంతోషం. మీ ప్రధాన మంత్రి పేర్కొన్నట్టు, స్వప్రయత్నాలవల్లనే మీ దేశం వృద్ధి పొందగలదు. నిజానికి, ఇండియా అభివృద్ధికి జరుగుతున్న కృషిలో మీదే చాలా మొచ్చు. కాని, విదేశీ సహాయం కూడా అదనపు సాధన సంపదలు సమకూర్చడంలో తోడ్పడగలదు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత మీ సాధన సంపదలు మిక్కిలి హెచ్చగలవనీ, ఇండియా మరింత శీఘ్రగతిని అభ్యుదయం పొందగలదనీ, ప్రజల జీవన ప్రమాణం పెరగగలదనీ, మీ రెండవ పంచవర్ష ప్రణాళికలో తలపెట్టబడిన లక్ష్యాలు సిద్ధించగలవని నేను ఆశిస్తున్నాను."

శ్రీ సేన్ గుప్త ఇలా అన్నారు: "పబ్లిక్ లా 480లో ఉన్న వివిధ సూత్రాలను నేను గమనిస్తున్నాను. దీని ద్వారా అమెరికన్ సహాయం పొందే దేశానికి ఇది అనేక విధాల ప్రయోజనం చేకూర్చగలదని నాకు తెలుసు.

"విదేశీ మారక ద్రవ్యాన్ని ఎక్కువగా జాగ్రత్త పెట్టుకోడానికి ఆదిలో ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. అంటే, మాకు ముఖ్యంగా అవసరం ఉన్న ధాన్యాలను మీ దేశంలో కొనుక్కొన్నప్పుడు, మాకు అవసరం తక్కువగా ఉన్న డాలర్లను ఖర్చు చేసుకోనవసరం లేకుండా సహాయపడేటందుకు ఇది ఉద్దేశించబడింది. ఇది ఇలా వుండగా, మా దేశంలో మీ ధాన్యాల అమ్మకం వల్ల వచ్చే ధనాన్ని తిరిగి మా ఆర్థికాభివృద్ధి కార్యాలకు ఇస్తున్నారు. వీటి అన్నీ ఒడంబడికల ద్వారా జరుగుతున్నవి అనే.

ఇటువంటి బహుళ ప్రయోజనాలు కలిగించే ఈ కార్యక్రమం నిజంగా ఇండియావంటి దేశంలో ప్రతిష్ఠించగలదు. మీ వద్దనుంచి మేము ఇదివరకే తగినంత సహాయం పొందే ఉన్నాము. మా అభివృద్ధి విషయంలో మీరు ఎంతశ్రద్ధ వహిస్తున్నారో మేము బాగా తెలుసును.

"ఇటువంటి కార్యంలో మీతో పాటు పాల్గొనడం నాకు అవకాశంగా భావిస్తాను."

## హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు

### జనవరి పరీక్షల ఫలితాలు

హైదరాబాదు, మార్చి 16: హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన జనవరిలో జరిగిన పరీక్షలలో ఈ కింది అభ్యర్థులు కృతార్థులైనారు:

### ప్రాథమిక పరీక్ష

ప

## సోదేపూర్ గ్లాసు ఫాక్టరీలో నష్టం

### హామీదార్లపై వ్యాజ్యం

న్యూఢిల్లీ, మార్చి 18: పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ సోదేపూర్ గ్లాసు ఫాక్టరీలోవచ్చిన దాదాపు డు 50 లక్షల నష్టమును భర్తీ చేసేందుకుగాను హామీదార్లపై లీగలు చర్య ప్రారంభించారు. హామీదార్లనుండి సంతృప్తికరమైన ప్రతిపాదనలవస్తే కోర్టు బయట పరిష్కారం చేసుకునేందుకు సిద్ధంగా వున్నట్లు ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా చెప్పారు.

### సభలు-సమావేశాలు

భుక్కుంపెట్టులో డెమొక్రాటిక్ పార్టీ కార్యకర్తల సమావేశం ఈ నెల 22 వ జరుగుతుంది.


**ఓడియన్ - (మద్రాసు)**

రోజూ సా॥ 6, రా॥ 9-15 లకున్నూ రాబోవు ఆదివారం 22 వ తేది ఉదయం 10 గంటలకున్నూ,

16 గురు విజయవంతమైన వారం 7 కోట్ల ధనం వ్యయంచేసి సిసిల్ బి డెమిల్లిచే తయారు చేయబడిన

**ది టెన్ కమాండ్‌మెంట్స్**

విస్టావిజన్ మరియు టెక్నికలర్‌లో పారమౌంట్ చిత్రం.

ప్రవేశరుసుములు: రూ. 0-15, 0-88, 1-31, 1-07.

అన్ని ఆటలకు సీట్లు లభించును.

**కావలెను**

పాలకొండలో (శ్రీకాకుళంజిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతభాగ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

మేనేజరు,

ఆంధ్రపత్రిక.

**చెవిటివారికి చక్కటి విషయం**

**సులోచనముల హియరింగ్ ఎయిడ్**

**శాస్త్రీయమైన అమర్పులు.**

మా సులోచనముల ఎయిడ్ మరియు ఇతర ఆధునిక శ్రవణ సాధనములద్వారా మీ చెవులను పోగొట్టుకొనండి మా శ్రవణ సాధన సలహాదారు శ్రీ కే. ఆర్. రాజగోపాలన్, యీ క్రింద తెలిపిన తేదీలలో ఆయా ప్రదేశములలో వుండగలరు. మీ చెవులను పరీక్షించుటకు ఆయనవద్ద "ఆడియో మీటర్" గలదు. ఇందులో మేము వివిధ రకాల చెవుకు సరిపోయే శ్రవణ సాధనాలు జబ్బుకు తగినవి ఆనేకం తెస్తూనే వున్నారు.

తేది...హోటల్ కం హోటల్, గాంధీనగర్, 1959 మార్చి 22, 23, 24

తేదీలు...ఇంద్రభవన్, భోజన విశ్రాంతి గృహం, బసునగర్ గుంటూరు ఉదుట 1959 మార్చి 25, 26.

MODERN RADIO COMPANY MADRAS-10.

**సిందియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్**

**మద్రాసు/రంగూను సర్వీసు**

**m. v. సోనావటి**

రంగూనుకు 21-3-59 తరలి పోవును. ఉత్తర లేవు కద్ద నౌకా ప్రవేశ లాంఛనాలు పాయింత్రము 6 గంటలకు ప్రారంభమై నౌక హాయంత్రం 5 గంటలకు తరలిపోవును.

ఇతర వివరములకు

ఏజెంట్లు:

మెసర్సు కే.పి.వి. పేక్ మహమ్మద్ రావర్ అండ్ కంపెనీ,

41, లింగి సెట్టివీధి, మద్రాసు-1.

ఫోన్: 4972; తంతి: "ALANATH"

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

O. S. 575/54 E. P. 391/58

వాది: అప్పరాతి సూర్యనారాయణ.

ప్రతివాది: అ ను ము కొండ సూర్యనారాయణ.

కృష్ణాదిస్ట్రిక్టు, విజయవాడ సబు రిజిష్ట్రారు యిలాకా విజయవాడ గ్రామములో ప్రతివాది సంపూర్ణ హక్కు కుత్తముల కలిగి, ప్రతివాది స్వాధీన అనుభవములో వుంటూ యున్నిటువంటియున్నూ, సైల్ జప్తు అయి వేలం కావలసిన స్థిరాస్తి సైనం N. I. S. No. 116 రివిన్యూ వార్డు నెం. 1, బ్లాకు 4 మున్సిపల్ నెం. 9/86కు తూర్పు నెం. 9 336 ప్రస్తుతం నెం. 9/838 మేడ దాబా సలమనకు హద్దులు: తూర్పు 1-దొంతంశెట్టి సూరమ్మ మేడగోడ అ 38-09 దక్షిణం:-దొక్కుమిల్లి మహాలక్ష్మమ్మ యింటిగోడ అ 43-06 పడమర:-సర్కారురోడ్డు అ. 42-09 వుత్తరం, చెన్నూరు అప్పాయమ్మ యింటిగోడ అ. 32-06 యీ హద్దుల మధ్య వ. గ. 151-1-0 అం. స్థలము యిందులో వున్న మేడ దాబాయన్నూ, యి. దుకు యిమిడి యున్న యావత్తు గృహోపకరణములన్నూ, తల్పులు, దర్వాజాలు, కిటికీలు, అలమైరాలు, ఎలక్ట్రికల్ ఫిటింగ్సు, సీటింగ్సు, సహా 30-3-59 తేది ఉదయం 11 గంటల లగాయితు సైకోర్టు వారియిదుట వేలం జరుగును. సైట్ ఆఫీసు ప్రతివాది వగైరాలు అప్పరాతి పార్వతమ్మ కోటమ్మలపేర 22-4-45 న రూ. 6000 లకు వ్రాయించి యిచ్చిన తనఖా పట్టి సదరు విజయవాడ D.M.C. సైట్ OS 574/57 నెంబరు దావా వేసి రు. 8175-4-0 లకు డిక్రీ డిక్రీకి లోబడి వేలం చేయబడును. కిమ్మత రు. 12000 (పండ్రెండు వేల రూపాయలు.)

(సం) మొక్కపాటి పున్నయ్య.

అడ్వకేటు, పార్ డిక్రీహోల్డర్. 9-3-59.


# ఆంధ్రప్రదేశ్‌లో మరో రెండు పాలీటెక్నిక్ సంస్థలు

## ప్రాంతీయ సాంకేతిక విద్యాసంఘం సిఫారసు: ప్రవీణులబృందంచే స్థలనిర్ణయం

మద్రాసు, మార్చి 18: ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో రెండేసిచొప్పున మొత్తం ఆరు క్రొత్త పాలీటెక్నికులను కేంద్రప్రభుత్వ ప్రోత్సాహంపై నెలకొల్పాలని అఖిలభారత సాంకేతిక విద్యామండలి తాలూకు దక్షిణ ప్రాంతీయ సంఘం సిఫారసుచేసింది.

ఈ ఆరు పాలీటెక్నిక్‌లు నెలకొల్పబడే స్థలాల విషయమై ప్రవీణుల సంఘం సలహాపై నిర్ణయం జరుగుతుంది. ఈ ప్రవీణుల సంఘం 1959 మే 31 వ తేదీనాటికి తన నివేదికను సమర్పిస్తుంది.

ఈ సంఘం యివాళ చేపాక్‌లోని విశ్వవిద్యాలయం భవనాలలో డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన సమావేశమైంది. డాక్టర్ మొదలియార్ ఈ సంఘం అధ్యక్షులూ, మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుకూడ.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రొద్దుటూరు, నిజామాబాదులలోనూ, మద్రాసు రాష్ట్రంలోని కన్యాకుమారి, ఉత్తర ఆర్కాటు జిల్లాలలోనూ, మైసూరు రాష్ట్రంలోని బీదర్, మాండ్యాలలోనూ వీటిని నెలకొల్పాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సూచించాయి. భక్తవత్సలం విద్యా ధర్మసంస్థచే కంజీవరంలో ఒక పాలీటెక్నిక్‌ను నెలకొల్పాలనికూడ ఈ కమిటీ సిఫారసు చేసింది.

ఈప్రాంతంలో కొత్తగా నెలకొల్పదల్చిన ఇంజనీరింగు కళాశాలల విషయంలో పాలఘాటులో రెండు ప్రైవేటు సంస్థలు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు కోర్సులుగల కళాశాల స్థాపనకూ, మరొక మిషోగాల్లో గనులు, ఖనిజశాస్త్రం, రసాయనిక ఇంజనీరింగు కళాశాలను నెలకొల్పడానికి ప్రతిపాదనలు వచ్చాయి. ఈకమిటీ వీటిని పరిశీలించింది. త్వరలోనే నిర్ణయం జరుగుతుంది.

హాస్టళ్లను నిర్మించడానికి ఈ క్రింది సంస్థలకు ఋణాలివ్వాలని ఈ సంస్థ సిఫారసు చేసింది: ఇంజనీరింగు కంపెనీ, గుల్బర్గా (రు 6. లక్షలు); శ్రీ హరాయణా పాలీటెక్నిక్, క్విలన్ (4.5 లక్షలు); కార్మిల్ పాలీటెక్నిక్, అలెప్పి (2.0 లక్షలు); మున్తియ్యపాలీటెక్నిక్, అనామలై నగర్ (3.0 లక్షలు); శేషకర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలీటెక్నిక్, తిరువాయూరు, (తిన్నవెల్లి జి॥) 4.5 లక్షలు.

### సవరించిన ఇంజనీరింగ్ కోర్సులు

ఐదుసంవత్సరాల ఇంటెగ్రేటెడ్ ఇంజనీరింగు డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడానికి విశ్వవిద్యాలయాలు ఆమోదించిన చోట్ల, రసాయనిక, భౌతిక, గణితశాస్త్ర శాఖల అధిపతులను, అఖిలభారత సాంకేతిక విద్యామండలి సిఫారసు చేసిన కొత్తపద్ధతి ప్రకారం నియమించడానికి అంగీకరించిన సంస్థలకు భవనాలు, సిబ్బంది, పరికరాల నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలని ఈ సంఘం సిఫార్సు చేయడానికి నిర్ణయించింది.

పునర్నిర్మించ బడిన ఈ సంఘంలో ఈ క్రింది సభ్యులున్నారు: డాక్టర్ యస్. భగవంతం, డైరెక్టరు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు, బెంగుళూరు; కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ శిక్షణశాఖ డైరెక్టరు; శ్రీ బి. హెచ్. శ్రీకంఠయ్య, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు (వర్క్సు), దక్షిణ రైల్వే, మద్రాసు; శ్రీ సి.వి.డి. మూర్తి, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు, హైదరాబాదు; శ్రీ వి. వి. గోపాలకృష్ణయ్యర్, శ్రీ కె. గులాం మహమ్మద్, మద్రాసు ప్రభుత్వ ఆరోగ్య, విద్య, స్థానిక పరిపాలనాశాఖల కార్యదర్శి; శ్రీ కె. చిన్నబసవయ్య, సాంకేతికవిద్యాశాఖ జాయింటు డైరెక్టరు, బెంగుళూరు; శ్రీ సి. యస్. ట్యాగ్జీ, హైదరాబాదు; శ్రీ రవియల్, కిర్లోస్కర్ శ్రీ బెంగుళూరు; శ్రీ యం. పళనియాండి, యం. పి. తిరుతిరపల్లి; డా॥ ఎ. యల్. మొదలియార్; శ్రీ డి. యస్. రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సెలర్; డా॥ యం. శేషగిరావు, ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ ఇంజినీరింగు, తిరువనంతపురం; శ్రీ బి. ఆర్. నారాయణ అయ్యంగార్; శ్రీ మొహిద్దీన్‌మదన్, చీఫ్ ఇంజినీరు, మద్రాసు కార్పొరేషన్; శ్రీ డి. ఎస్. వెంకన్న, ప్రిన్సిపాల్, ఎ. సి. కాలేజి ఆఫ్ ఇంజినీరింగు, కరైకుడి; శ్రీ కె. యస్. సుందరం, అసిస్టెంట్ విద్యాసలహాదారు (సాంకేతిక విద్య), కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ, దక్షిణ ప్రాంతీయ కార్యాలయం, మద్రాసు (కార్యదర్శి).

డాక్టర్ ఎ. యల్. మొదలియార్ తిరిగి అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఒంగుళూరులోని హిందూసాన్ ఎయిర్‌క్రాఫ్ట్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ పి. యం. రెడ్డి, మద్రాసుకు చెందిన శ్రీ ఎ. యల్. మురుగప్ప సెట్టియార్ లను సభ్యులుగా కోఆప్టు చేసుకున్నారు.

ఆంధ్ర ప్రాంత భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడు పల్నాడు తాలూకా కోలసుట్లలో ఈ నెల 25 నుంచీ కళాశాల విద్యార్థుల శిక్షణ శిబిరం జరుగుతోంది.

## తాత్కాలికసహాయం ఇప్పించాలి

### ప్రధాన మంత్రికి తపాలా ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 17: హైదరాబాదు సర్కిల్‌లోని 6వ తంత్రి, తపాలా ఉద్యోగుల సంఘాలు వెంటనే కొంత తాత్కాలిక సహాయం మంజూరుచేయవలసిందిగ తంతి వార్తలు రుసుములు తంతి తపాలా ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

### ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

హైదరాబాదు, మార్చి 18: ఏప్రిల్‌లో జరుగనున్న ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు హైదరాబాదులో మరో రెండు చోట్ల, తెనాలిలో కూడా జరుగుతాయి.

పరీక్ష జరిగే స్థలాలు:

హైదరాబాదులో 1: ప్రభుత్వ వాణిజ్య కళాశాల, కాచిగూడ, 2. ప్రభుత్వ పాలిటెక్నిక్, మింట్ కాంపౌండ్, తెనాలిలో తాలూకా ఉన్నత పాఠశాల.

## పెడ్యూల్డ్ జాతుల కులాల సంక్షేమానికి నెలకు రు 1 కోటి

### 58-59లో రాష్ట్రాలకు కేంద్రంచే మంజూరు

న్యూఢిల్లీ, మార్చి 18: షెడ్యూల్డ్‌కులాలు, జాతుల సంక్షేమకార్యక్రమాల నిర్వహణకు సహాయంగా 1958-59 వ సంవత్సరంలో భారతప్రభుత్వం రాష్ట్రాలకు నెలకు సుమారు ఒక కోటిరూపాయలచొప్పున మంజూరుచేసినది.

1951-59లో రాష్ట్రాలకు మొత్తం 118కోట్లరూపాయలు మంజూరుచేయడమైనది. ఇందుకు 1957-58 లో రాష్ట్రాలకు ఇచ్చిన మొత్తం 9.50కోట్ల రూపాయల. 1958-59వ సంవత్సరానికి సంబంధించిన జేశాంగ వ్యవహారాల శాఖ నివేదికలో పై వివరాలు ఉన్నవి.

కేంద్రప్రభుత్వోద్యోగాలలో షెడ్యూల్డ్ కులాలకు జాతులకు తగు ప్రాతినిధ్యం కల్పించే విధంగా యీ నిధులు ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తూనే ఉన్నది. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలు అమలు జరిగేటట్లు చూడడానికి ప్రత్యేకంగా ఒక శాఖ ఏర్పాటుచేశారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధంలో ఉన్న వారి సంఖ్య ఆ ఏడాది ఆఖరికి 72కు తగ్గినది. 1957 డిసెంబరులో పార్లమెంటుకు అందజేసిన వివరాలుబట్టి 1956 సెప్టెంబరు 31వ తేదిని 205మంది చట్టం క్రింద నిర్బంధంలో ఉన్నారు. 1958 సెప్టెంబరు 30వ తేదిని 177మంది నిర్బంధంలో ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు హిందీ బోధించే పథకాన్ని మరో మూడు కేంద్రాలలో ప్రవేశపెట్టారు. అవి అంబాలా, అమృతసర్, కోట్టాయం. దానితో ఈ కేంద్రాల సంఖ్య 55కు పెరిగినది. 1956జూన్, 1957 జనవరి పరీక్షలలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు అయిన 72మంది ఉద్యోగులకు 6,000 రూపాయలు బహూకరించడమైనది.

చీఫ్ కమిషనరు అధ్యక్షతన ఏర్పాటుచేసిన వ్యయకర్తల సంఘం కృషి ఫలితంగా 1958 ఏప్రిల్ నుంచీ సెప్టెంబరు వరకు 55,000 రూపాయల ఖర్చు తగ్గించడమైనది. 1957 సెప్టెంబరు నుంచి 1958 మార్చివరకు తగ్గించిన ఖర్చు 5,74,000 రూపాయలు.

ఆ ఏడాది భారత పోలీసు సర్వీసుకు ప్రత్యేకంగా కొందరు అభ్యర్థులను ఎన్నుకొనడమైనది. ప్రత్యేక పథకం క్రింద కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌కు (ఐ. ఎ. ఎస్) 102మంది అభ్యర్థులను ఎన్నుకొన్నది. వారిలో ఒకరికి లేదా యోగ్యతలులేవని నిర్ణయించారు. ఆరుగురు ఉద్యోగం స్వీకరించడానికి నిరాకరించారు. 86 మందిని నియమించారు. తతిమ్మా 9 మందిని త్వరలోనే నియమించడం జరుగుతుంది.

## రు. 380 లక్షల తో మధ్య పెన్నా ప్రాజెక్టు

### 2 దశల్లో నిర్మాణం: 84 వేల ఎకరాల సాగు

న్యూఢిల్లీ, మార్చి 18: తుంగభద్ర ఎగువ కాల్వ పథకంలో అంతర్భాగమైన మధ్య పెన్నార్ ప్రణాళిక క్రింద రూ. 380 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ప్రథమ దశలో ఖర్చు రూ. 286 లక్షలు.

లోక్‌సభలో ఈ వేళ శ్రీ నాగిరెడ్డి, శ్రీ రామమ్మల ప్రశ్నకు నీటిపారుదల, విద్యుత్తు శాఖ ఉపమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ లిఖితంగా జవాబిస్తూ పై సంగతి వెల్లడించారు.

ఈ ప్రణాళిక క్రింద మొత్తం సుమారు 84 వేల ఎకరాలు సాగులోకి రాగలదనీ, ప్రథమదశ పూర్తి కాగానే ఈ యావత్తు ఆయకట్టు ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటు కాగలవనీ ఉపమంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా నిర్మాణ కార్యక్రమాన్ని యింకా రూపొందించలేదనీ, కార్యక్రమం మీద, డబ్బు లభించడం మీద నిర్మాణం పూర్తికావడం ఆధారపడి ఉంటుందనీ, ఉపమంత్రి చెప్పారు.

### ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ వ్యవహారాలు

మద్రాసు, మార్చి 27: ఆంధ్రప్రదేశ్‌లో 1959 ఫిబ్రవరిలో మొత్తం రూ. 6,00,000అనుమతించబడిన మూలధనంతో రెండు ప్రైవేటు కంపెనీలు నమోదు అయ్యాయి. ఒక ప్రైవేటు కంపెనీ రద్దు అయింది. అదే నెలలో రెండు పబ్లిక్ కంపెనీలను రిజిస్టరు నుంచి తీసివేశారు.

వార్షిక చిట్టా అవర్జాలను బాలన్సు షీట్ల ప్రతులను దాఖలు చేయనందుకు ఒక పబ్లిక్ కంపెనీమీద, ఒక ప్రయివేటు కంపెనీమీద 7 ఫిర్యాదులు దాఖలు అయ్యాయి. వార్షిక చిట్టా అవర్జాలు, బాలన్సుషీట్ల ప్రతులను దాఖలుచేయనందుకుఒక ప్రైవేటు కంపెనీని, ఒకపబ్లిక్ కంపెనీని వాటి డైరెక్టర్లను దోషులుగా నిర్ణయించి జరిమానాలు వేయడంజరిగింది. ఆయా కేసులలో ముద్దాయిలపై మొత్తం రు. 219 లు జరిమానాలు వేశారు.

# మార్కెట్ ధరలు

## బొంబాయి మార్కెట్లు

బొంబాయి, మార్చి 18: ఈ వేళ బొంబాయి మార్కెట్లలో ముగింపు ధరలు ఇలా ఉన్నవి:

| | |
|---|---|
| వెండి-బంగారాలు: | |
| బంగారం రెడీ | 119-0-0 |
| ఫార్వర్డ్ | 118 4 0 |
| హైలోస్ | 118-12-0, 118-3-0 |
| మైసూరు బంగారం | 119 4 0 |
| వెండి రెడీ | 199 3 0 |
| ఫార్వర్డ్ | 198 5 0 |
| హైలోస్ | 198-14-0, 198-5-0 |
| సావరిన్ | 75 8 0 |
| ఫ్యూచర్స్: | |
| ఐ. సి. సి. మొగలాయీ | |
| జరిల్లా మార్చి | 677.00 |
| హైలోస్ | 680.00, 677.00 |
| మే | 674.25 |
| హైలోస్ | 677.25, 673.50 |
| స్పాట్ ప్రత్తి: | |
| బెంగాల్ దేశీ | 625 740 |
| ఊప్రా | 660 680 |
| థోలేరా | 650 660 |
| జరిల్లా | 720 760 |
| విజయ్‌భరోచ్ | 895 915 |
| విదేశాలవి: | |
| కార్నక్ | 1500-1600 |
| నూడాస్ ఏవరేజ్ | 1200 1500 |
| అమెరికన్ 1-1/8 | |
| అంగుళాలు | 1280 1300 |
| అమెరికన్ 1-5/32 | |
| అంగుళాలు | 1320 1340 |
| నూనెగింజలు ఫ్యూచర్స్: | |
| ఆముదాలు మే | 158.75 |
| హైలోస్ | 159.00, 157-62 |
| వేరుసెనగ మే | 190.25 |
| హైలోస్ | 190.50, 188.50 |
| అవిశెవిత్తులు మే | 33.37 |
| హైలోస్ | 33.44, 33.31 |
| ప్రత్తివిత్తులు మే | 130.50 |
| హైలోస్ | 130.75 129.75 |
| నూనెగింజలు రెడీస్: | |
| వేరుసెనగబోల్డ్ రెడీ | 38-0-0 |
| ఫిబ్రవరి-మార్చి | 37-8-0 |
| ఏప్రిల్-మే | 37-11-0 |
| సెజామ్ రెడీ | 38-8-0 |
| కోరమాండల్ రెడీ | 39-0-0 |
| క్వాలిటీ రెడీ | 39-0-0 |
| అవిశెవిత్తులు బోల్డ్ రెడీ | 32-0-0 |
| ఫిబ్రవరి-మార్చి | 32-14-0 |
| స్మాల్ రెడీ | 31-10-0 |
| ఆముదాలు మద్రాసు రెడీ | 31-0-0 |
| బోల్డ్ రెడీ | 29-12-0 |
| కరిగింజలు రెడీ | 24-8-0 |
| సీడర్ విత్తులు రెడీ | 28-12-0 |
| వేరుసెనగనూనె రెడీ | 20-0-0 |
| మార్చి | 20-2-0 |
| ఏప్రిల్ | 20-4-0 |
| మే | 20-9-0 |
| అవిశెనూనె రెడీ | 17-13-0 |
| ఆముదం ఫస్ట్ ప్రెషర్ రెడీ | 17-8-0 |
| కమర్షియల్ రెడీ | 16-15-0 |
| సరకులు: | |
| వంచదార | 110.00, 118.00 |
| పచ్చకర్పూరం రెడీ | 61.50 |
| పాదరసం రెడీ | 8,300 |
| కర్పూరం రెడీ | 9.87 |
| లవంగాలు రెడ | 795 |
| కసింద రెడీ | 403 |
| నల్లమిరియాలు రెడీ | 95-0-0 |
| కొబ్బరినూనె రెడీ | 28-10-0 |
| మార్చి | 28-10-0 |
| ఏప్రిల్ | 28-13-0 |
| లోహాలు: | |
| సీసం రెడీ | 78.00 |
| తుత్తునాగం రెడీ | 90.00 |
| సత్తు రెడీ | 148.50 |
| నూలు: | |
| ఆర్టిఫిసిల్క్ నూలు రెడీస్ | |
| 150 డి ఇటలీ | 5-6-0 |
| 120 డి ఇటలీ | 5-6-0 |
| 150 డి జపాన్ | 4-15-0 |
| 120 డి జపాన్ | 4-14-0 |
| పింజప్రత్తి నూలు ఫార్వర్డ్సు 40 × 2 ఏప్రిల్ | 630 |

## విరియాల ధరల

కొచిన్, మార్చి 18: నేడు మిరియాలు ఫ్యూచర్స్ ధరలు ప్రారంభంలో స్థిరంగాఉన్నా కొనుగోలు లేక పోవడంమూలంగా ముగింపు వేళకు తగ్గినవి. తనుమాత్రం సరకు చేతులు మారినది. మార్కెటుకు 50 పుట్లు రాగా 5 పుట్లు విడుదల అయినవి.

ఈ వేళ ముగింపు ధరలు ఇలాఉన్నవి:

| | |
|---|---|
| హండ్రెడ్ వెయిట్‌కు— | |
| రెడీ | 116.00 |
| మే | 118.25 |
| జూలై | 118.75 |
| ఏలనీ మిరియాలు రెడీ (పుట్టికి) | 552.50 |

## గ్రామోద్యోగుల వారసత్వం హక్కు

### వడ్డులుకోటాకి వైసూర్ గ్రామోద్యోగుల నిర్ణయం

మైసూరు, మార్చి 17: తరతరాలనుండి తమ వంశ పారంపర్య హక్కుగా వస్తున్నదని మైసూరురాష్ట్ర గ్రామోద్యోగులు రాష్ట్ర కార్యదర్శికి ఒక విజ్ఞప్తిద్వారా తెలియజేస్తూ:

నూతన మైసూరురాష్ట్ర గ్రామోద్యోగుల సభను ప్రారంభిస్తూ పై నిర్ణయానికి గౌరవనీయులు గ్రామోద్యోగులను అభినందించారు.

## హైదరాబాదు

హైదరాబాదు, మార్చి 19: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.)

| | |
|---|---|
| 1 సన్నబియ్యం కొ. | 58.64 పా 67.78 |
| 2 దొడ్డుబియ్యం | 54.00/56.00 |
| 3 అప్పుడుబియ్యం | 55.00/60.00 |
| 4 19 నంబరుబియ్యం | 57.00/58.50 |
| 11 తెల్లజొన్నలు | 39.00/42.00 |
| 12 దపాతిజొన్నలు | 34.00/35 |
| 13 పచ్చజొన్నలు | 37/38 |
| 14 పసుపు | 65.00/69.00 |
| 15 కందులు | 64.00/70 |
| 16 ఎర్రకందులు చిన్నవి | 59.56/63.00 |
| 17 పెసలు | 57.00/62.00 |
| 18 మినుములు | 58/61 |
| 20 శెనగలు | 67.50/69.25 |
| 21 ఉలవలు | 36.50/37 |
| 22 బెల్లము | 48.00/59.25 |
| 23 మిర్చి | 146.00/200 |
| 24 చింతపండు | 104.00/120.00 |
| 25 ఊర్లగడ్డ | 18.00/20.00 |
| 26 గోధుమలు | 90/92.62 |
| 27 ఎఱ్ఱ గోధుమలు | 65.00/67.00 |
| 28 మక్క గోధుమలు | 74/75 |
| 29 కుసుమలు | 45/53.56 |
| 30 నువ్వులు | 85.00/105.00 |
| 31 ఇలాతిపలుకు-చిన్నది | 64.00 |
| 32 ఇలాతిపలుకు పెద్దది | 90.50/91 |
| 33 ఆముదాలు | 60.50/62 |
| 34 ప్రత్తిగింజలు | 37.50/39.75 |
| 35 నూనె 12 శేర్లు | 17/37 |
| 36 పెద్దకందిపప్పు | 80.00/94.00 |
| 37 చిన్నకందిపప్పు | 75.00/92.00 |
| 38 మినపపప్పు | 74.00/78.00 |
| 39 పెసరపప్పు | 80.00/85.00 |
| 40 శెనగపప్పు | 80/82 |
| 41 పీరశెనగపప్పు | 75.00/67.00 |
| 42 లంకపప్పు | 69.00 |
| 43 ధనియాలు | 125.00/138.75 |

## మద్రాసు

### వెండి బంగారం ధరలు

మద్రాసు, మార్చి 19:

| | |
|---|---|
| సవరను (చిల్లరధర) | రు. 77-0-0 |
| పెట్లా బంగారం తులం | 121-4-0 |
| మూసా బంగారం | రు. 119-0-0 |
| వెండిడిమ్మెలు రెడీ (100 తు) | 202-8-0 |
| వెండి చిల్లరధర (తులం) | 2-1-0 |

### వేరుశనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడ్డింగివద్ద చిల్లరగా

ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ రూ. 345

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాలపన్నుతో సహా)

### వేరుశనగపప్పు

(581 పౌనుల బారువ 1-కి)

(ఎండకాలపు వేరుశెనగపంట)

| | |
|---|---|
| సుపీరియల్ | రు. 177-178 |
| బోల్డు | రు. 172-173 |

### కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా 1-కి)

| | |
|---|---|
| క్విలన్ యం. యస్. | రూ 39.75 |
| ఆరోస్ | రూ 38.50 |
| రాజా | రూ 38.50 |

(అమ్మకంపన్ను అదనం)

### ఆముదం

| | |
|---|---|
| 500 తిరుపత్తూరు | 810.00 |

### చక్కెర

(2 హం)

| | |
|---|---|
| సామర్లకోట | 114.50 |
| నైజాం | 115.31 |

## న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, మార్చి 18: మే వాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

| | |
|---|---|
| ప్రారంభ | 35.32 |
| ముగింపు | 35.42 |

## బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 19:

| | |
|---|---|
| వెండి రెడీ | రు. 199-7-0 |
| బంగారం రెడీ | రు. 118-10-0 |
| సవరన్ | రు. 75-8-0 |

## బరంపురంలో మెడికల్ కాలేజి

### బరిస్సా మంత్రుల వైముఖ్యం

భువనేశ్వరం, మార్చి 18: బరంపురంలో మెడికల్ కాలేజి పెట్టుకొనేందుకు అనుమతించవలసిందని బరంపురం పౌరప్రముఖులు కొందరు ముఖ్యమంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్‌నీ, ఆరోగ్యమంత్రినీ కలుసుకొని అభ్యర్థించారు.

బరంపురంలోని జిల్లా ఆస్పత్రిని 7 లక్షల రూపాయలతో వచ్చే నాలుగేండ్లలో అభివృద్ధిచేయటానికి ప్రభుత్వం అంగీకరిస్తే కాలేజిని తాము ప్రారంభించగలమని వీరు మంత్రులకు మనవిచేశారు.

ప్రభుత్వం వచ్చే జూలైనుంచీ సంబల్‌పూర్‌లో మెడికల్ కాలేజి పెట్టటానికి వుద్దేశించినందున మంత్రులు వీరి ప్రతిపాదనకు సుముఖత చూపలేదని తెలిసింది.

ముఖ్యమంత్రినీ, ఆరోగ్యమంత్రినీ కలుసుకొన్నవారు: డాక్టరు ఎస్. పి. సంటాయత్, డాక్టర్ పి. పి. జగన్నాథరావు (ఎం. ఎల్. ఎ), శ్రీ పి. వి. నారాయణరావు, శ్రీ సై. చలపతిరావు.

(స్వ. వి.)

## రత్నగిరి జిల్లాలో ఇనుము దొరికే ప్రాంతం

బొంబాయి, మార్చి 17: బొంబాయి రాష్ట్రంలోని రత్నగిరి జిల్లాలో ఇనుము బాగా దొరికే పంద చదరపుమైళ్ళ ప్రదేశం కనిపించిందని బొంబాయి శాసనసభలో పరిశ్రమలూ, ప్రణాళికల శాఖమంత్రి శ్రీ ఖేజే చెప్పారు. పరిశ్రమలశాఖ పద్దున రు. 2,77,42,000 మంజూరు చేయవలసినదిగా కోరే ప్రతిపాదనపై రాష్ట్ర శాసనసభలో జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి యీ సంగతి చెప్పారు.


పండిత డి. గోపాలాచార్యులవారి

**జీవామృతం**

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంకేతిక విద్యాశాఖ

### ప్రకటన

దినవ పేర్కొన్న వృత్తి విద్యలలో 1959 అక్టోబరు నెలలో జరుగనున్న అఖిలభారతవృత్తి విద్యల పరీక్షకు హాజరు కావదలచిన ప్రైవేటు అభ్యర్థులవద్ద నుండి హైదరాబాదు—హైదర్ గూడాలోని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. దినవ పేర్కొన్న అర్హతలు గల అభ్యర్థులు మాత్రమే దినవ పేర్కొన్న నిర్ణీత ఫారములో ఒరిజనల్ సర్టిఫికెట్లతోనూ దరఖాస్తుచేయవలెను.

1. అభ్యర్థి పేరు-విడిఅక్షరాలలో-2. తండ్రి పేరు, 3. జనన తేదీ, 4. విద్యాయోగ్యతలు, 5. పరీక్షపొందదలచిన వృత్తి విద్య, 6. ప్రాక్టికల్‌లో చేసిన పని స్వభావము, 7. చలానా నెంబరు, తేదీ,

దరఖాస్తుదారుని సంతకము

అర్హతలు:—

1. ఏ పరీక్షకు హాజరు కావదలచినారో, ఆ వృత్తిలో ఆమోదించబడిన వర్క్‌షాపులో అభ్యర్థులకు పారిశ్రామికంగా కనీసం మూడేండ్లు అనుభవం వుండాలి. ఆ సమయంలో చేసిన పని స్వభావవివరాలను సర్వీసు కాలపరిమితిని తెలుపుతూ యజమానివద్దనుండి సర్టిఫికెట్ తెచ్చి చూపించాలి.

2. KLVI మిసిలేనియస్—సెంట్రల్ మిసిలేనియస్ వగైరా..... అఖిలభారత వృత్తి విద్యా పరీక్షల ఫీజు.....అ

# వేనుపాడు హత్యా నేరం

## హైకోర్టు తీర్పు

హైదరాబాదు, మార్చి 18: పశ్చిమ గోదావరిజిల్లా, వేమపాడు వాస్తవ్యుడు యం. తిమ్మయ్యకు ధనాపేక్షతో దంపతులను హత్యచేసిన నేరానికి అడిషనల్ జడ్జి విధించిన యావజ్జీవ ఖయిదు శిక్షను న్యా॥ భీమశంకరం, బసిరెడ్డి ఖాయ పరిచారు.

అయితే న్యాయమూర్తులు మొదటి ముద్దాయి వుంపుకుతైకాంతమ్మ చెప్పిన సాక్ష్యం ధృవం కానందున నేరం నుండి ముద్దాయి పి. సుబ్బయ్యను విడుదల చేయాలని వుత్తర్వు చేశారు.

నేరం ఏమున: "లక్ష్మీవరం వాస్తవ్యులు మేకలవ్యాపారం చేసే గురవయ్య తని భార్య రుక్మమ్మను ముద్దాయిలు కలసి నిద్రపోతుండగా రాళ్ళతో కొట్టి చంపి వారి దగ్గర వున్న రు 620 లను అపహరించి శవాలను దగ్గరిలోనిఅడవిలో పారవేశారు.

తమ్ము నేరారోపకుల తరపున న్యాయం ఇచ్చింది. ఏలూరు అడిషనల్ సెషన్స్ జడ్జి నేరస్థులకు యావజ్జీవశిక్ష విధించారు.

మేమూర్తులు అప్పీలును పరిశీలిస్తూ మొదటిముద్దాయికిసంబంధించినంతవరకు కాంతమ్మ సాక్ష్యాన్ని విశ్వసించవచ్చనీ ఇతర సాక్ష్యం లేకుండా ఆమె సాక్ష్యం ఆధారంగా రెండవ ముద్దాయిని శిక్షించటానికి వీలు లేదని భావించారు.

నేరస్థుల తరపున శ్రీ అడవి రామారావు, శ్రీ ఎ. వి. రాధాకృష్ణమూర్తి, ప్రభుత్వం తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ మహమ్మద్ మీర్జా హాజరయ్యారు.

## జాతీయాభివృద్ధి మండలి

న్యూఢిల్లీ, మార్చి 17: జాతీయాభివృద్ధి మండలి ఏప్రిల్ 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమవుతుంది.

ఈ సమావేశంలో ఆహార ధాన్యాల ప్రభుత్వ వ్యాపారం గూర్చి తీసుకున్న తర్యలను పరిశీలిస్తారని తెలుస్తోంది.

## రాజస్థాన్‌లోమద్యనిషేధం

జైపూర్, మార్చి 17: అయిదేళ్లలో రాజస్థాన్‌లో మద్యనిషేధం అమలు జరుగుతుందని ఆర్థికమంత్రి శ్రీ హరిభాయ్ ఉపాధ్య ఆబ్కారీ పద్దుచర్చకు సమాధానమిస్తూ ఇవ్వాళ శాసన సభలో చెప్పారు.

జూనా మద్రాస్
ఆదివారం 22 వ తేదీ ఉ॥ 10 గంటలకు
ఎ.వి.ఎం. వారి 'సంఘం'
ఎస్. వి. రంగారావు, ఎస్. టి. రామారావు, అంజలీదేవి, వైజయంతిమాల.

అమ్మకము
సిద్ధముగానున్న స్టాకునుండి
రెడ్ లెడ్, జింక్ ఆక్సైడ్
పిగ్‌మెంట్స్ సప్లయి చేయగలము. వివరములకు:
దక్షిణఇండియా పోర్ ఏజెంట్లు:
టి. హెచ్. గంగప్ప&సన్స్
నెం.11, బ్రాడ్వే, మద్రాసు-1.
టెలిఫోన్ నెం. 55581.

## తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన విహ్నాలు. అది శరీరంతత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా రోజురోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. అరంభంలో శారీరకంగా కాని. మానసికంగా కాని శ్రమపడడానికి అయిష్టత. నడుం నొప్పి దృష్టి మాంద్యం తొడలవద్ద తిమ్మిరి. సర్వ సాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించిందంతోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం. ఆకలి. వాంతి గొంతు ఎండుకుపోవుట, దురద. కాళ్లలో నల్లకాం. బరువు తగ్గడం. శరీరం మీద బొట్లు. కీళ్లవాతం. కళ్లకింద టి బి. మరుపులు రానవుండు తదితరి తీవ్ర వ్యాధులకు గురికావలసివస్తుంది. "పీనస్ ధారం" విళ్లలువాడి, వేలాదిమంది శమనం పొంది మృత్యువువాత పడకుండా తప్పించుకొన్నారు. "పీనస్ ధారం" విళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అతి నైన మూలికలతోను, వనస్పతుల సారములతోను స్వాభావికమైన ఔషధములతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదలు పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే అమిత దాహం తగ్గి తగినంగా మూత్ర విసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికైనా స్వస్థత చేకూరినట్లనిపించును. "పీనస్ ధారం" ఖర్చు తక్కువ. నిరపాయమైనది తీసుకొనడం సులభం ప్రత్యేక కఠిన పథ్యాలుకానీ లంఘనాలు చేయవలసిన అవసరంకానీ వుండదు. రోగులు వుపశమనం పొందుటకై ఎలవర్ధకరమైన నిషిద్ధ ఆహారములను భుజించవచ్చును కోరిన వారికి పూర్తి వివరాలు కల సారవ్యతం ఇంగ్లీషులో పంపబడును. 60 విళ్లల ఖరీదు రు. 6.75 న పై మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజి వుచితం దొరకనిచోటు.

ప్రగ్ రీసర్చ్ లేబరేటరీ, (A. P.)
587, కలకత్తా.

ప్రధాని నెహ్రూ, యీ 16 న, విజ్ఞానభవనంలో తృతీయ ఆసియా మలేరియా నిరోధకమహాసభకు ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. సి. కర్మార్కర్ కుడివైపున ఆసీనులైవున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన యీ మహాసభకు యీ సంస్థకు చెందిన ఆగ్నేయాసియా, పశ్చిమ పసిఫిక్ ప్రాంతాల్లోని 27 దేశాలనుంచి ఆరోగ్యమంత్రులు, మలేరియా నిపుణులు హాజరైనారు. ఈసభ ఆరురోజులపాటుజరుగుతుంది.

# క్రీడారంగం

## పంజాబ్ పై సర్వీసెస్ గెలుపు

### జాతీయ హాకీ ఫైనల్ చేరిక

### సర్వీసెస్—2, పంజాబ్—1

హైదరాబాదు, మార్చి 18: ఇక్కడి పోలీసుస్టేడియంలో సాగుతున్న జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేటి సాయంకాలం సర్వీసెస్‌జట్టు 2—1 గోల్సుతో పంజాబ్‌ను ఓడించి ఫైనల్ చేరుకొన్నారు.

సెమిఫైనల్‌లో ఈజట్లకు పోటీ జరగడం ఇది రెండవసారి.

నేటిఆట చాలా ఉన్నతమైన స్థాయిలో సాగినది. ప్రథమార్థంలో ఉభయపక్షాలవారుచెరొక గోలుచేశారు. ద్వితీయార్థంలో సర్వీసెస్ జట్టు రెండవ గోలుచేసి విజయం సాధించారు.

పంజాబ్ ఫార్వర్డ్సులో ముగ్గురు ఒలింపిక్ ఆటగాళ్ళు ఉన్నారు. అయినా సర్వీసెస్‌బాక్సు గోల్ కీపర్ లక్ష్మణ్‌వారి దాడులను విజయవంతంగా నిరోధించారు. ముఖ్యంగా పంజాబ్ సెంటర్ ఫార్వర్డ్ బల్ బీర్ సింగ్ ఆటను సర్వీసెస్ సెంటర్‌హాఫ్ పురాణ్ పూనివ్వలేదు.

సర్వీసెస్ విజయానికి కారణం మెనవారు సెంటర్ ఫార్వర్డ్ జస్వంత్ సింగ్, లెఫ్టు ఇన్‌మాన్యూల్.

ప్రథమార్థంలో అయిదవ నిమిషంలో సర్వీసెస్ తరపున జస్వంత్ సింగ్ గోలు చేశారు. మరి ఏడునిమిషాలకు పంజాబ్ తరపున బల్ బీర్‌సింగ్ గోలుచేశారు. ద్వితీయార్థంలో 12 వ నిమిషంలో సర్వీసెస్ తరపున మాన్యూల్ రెండవ గోలు చేశారు. ఆఖరి అయిదునిమిషాలలో గోలుచేయడానికి పంజాబ్ ఫార్వర్డ్సు చాలా ప్రయత్నించారు. వారి ప్రయత్నాలు సఫలం కాలేవు.

మొత్తంమీద పంజాబ్ జట్టుకన్న అన్నివిధాలా బాగా ఆడిన సర్వీసెస్ జట్టు గెలుపొందడం తగియున్నది.

జట్లు:

సర్వీసెస్—లక్ష్మణ్; మూర్తి, కాంతారాం; కిషన్‌సింగ్, పురాణ్ సింగ్, భగోసింగ్; డోగ్రా, పీటర్, జస్వంత్ సింగ్, మాన్యూల్. భోలా.

పంజాబ్—రాజకుమార్; పృథ్వీపాల్ సింగ్, గురుజిత్ సింగ్; చరంజిత్, ఉధామ్‌సింగ్, ఆకాశ్; మదన్ మోహన్; గురుదేవ్ సింగ్, బల్ బీర్ సింగ్, హరదయాల్ సింగ్, దర్శన్.

అంపైర్స్—ఎస్. బనర్జీ, ఘోష్.

రెపు సెమిఫైనల్‌లో బెంగాల్, రైల్వేలజట్లకు మూడవ పర్యాయం పోటీ జరుగుతుంది.

## అంతర్‌టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ల స్థానాలు

ఒంగోలు, మార్చి 16: ఆంధ్ర టేబుల్ టెన్నిస్ సంఘం కార్యవర్గం సమావేశమై 1958 వ సంవత్సరంలో ఆంధ్ర టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ళకు ఈ దిగువ పేర్కొన్న స్థానాలు నిర్ణయించినదని కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఆర్. అంజనేయులు తెలియపరచుతున్నారు.

1 కె. సూర్యనారాయణరావు (కాకినాడ) 2. భాస్కర్ (రేపల్లె) 3 వి. రాజగోపాల్ (వెంకటగిరి), ఏ. దక్షిణామూర్తి (బాపట్ల) 5 ఎ. ఆర్. కె. మూర్తి (ఒంగోలు) 6 ఆర్. కె. వి. రమణశాస్త్రి (గుంటూరు).

ఆంధ్ర సంఘాన్ని రిజిస్టర్ చేయడానికి, ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి అనుబంధ సంస్థగా చేయడానికి కేంద్ర మండలిని మార్చి 29 వ తేదిని సమావేశపరచడానికికూడా కార్యవర్గం నిశ్చయించినది. (స్వ. వి.)

## తిరుపతి మ్యూనిసిపల్ పాఠశాల వార్షిక క్రీడలు

తిరుపతి, మార్చి 4: స్థానిక మ్యూనిసిపల్ ఉన్నతపాఠశాల 18 వ వార్షిక క్రీడోత్సవం ఫిబ్రవరి 28 వ తేదిని జరిగినది. మ్యూనిసిపల్ కమిషనరు, స్పెషల్ ఆఫీసరు అయిన శ్రీ వై. వి. సత్యనారాయణ క్రీడలపోటీలకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రాథమిక పాఠశాలలలో కూడా ఈరకంగా పోటీలు ఏర్పాటుచేయడం అవశ్యకమని చెప్పారు. క్రీడాపరికరాలు సరఫరా చేయవలసిన అవసరం అధికమని పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ చెప్పారు. క్రీడల కార్యదర్శి శ్రీ పి. సుందరం నాయక్ నివేదిక సమర్పించారు.

క్రీడల పోటీలు సమాప్తమైన పిదప జరిగిన సభకు పురపాలకసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ పి. ఎస్. గురవారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ స్వాగతవచనాలు పలికారు. రెండవ ఆంధ్ర ఎన్. సి. సి. బెటాలియన్ అధిపతి మేజర్ సంతోష్ సింగ్ పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ కె. వి. నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

వ్యాయామ క్రీడల పోటీలలోఆయా తరగతులలో ఛాంపియన్‌షిప్ గెలుపొందినవారు: బాలురు: సీనియర్స్—జె. మునికృష్ణారెడ్డి. జూనియర్స్—ఆర్. సుదర్శనరావు. సబ్‌జూనియర్స్—కె. గురుస్వామి,

బాలికలు:

సీనియర్స్—ఎమ్. గిరిజాకుమారి.

జూనియర్స్—ఎ. వి. రుక్మిణి యమ్మ.

వ్యాయామక్రీడల ఛాంపియన్‌షిప్‌ను ఆటల పోటీలలో ఛాంపియన్‌షిప్‌ను, ఆల్ రౌండ్ ఛాంపియన్‌షిప్‌ను కూడా వయలెట్ హౌస్ బృందం గెలుపొందారు.

# 'పేదరికం నిర్మూలనకు అమెరికా కృషిచేయాలి'

## బోస్టన్‌లో శ్రీ చాగ్లా ప్రసంగం

బోస్టన్, మార్చి 17: అంతర్జాతీయ కమ్యూనిజంవల్ల కంటే పేదరికంవల్ల ఎంతో గొప్ప ముప్పు వాటిల్లగలదనీ కనుక అమెరికా ప్రపంచంలో పేదరికాన్ని తొలగించటానికి కృషిచేయాలనీ భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా అన్నారు.

బోస్టన్ విశ్వ విద్యాలయ విశేష స్నాతకోత్సవంలో శ్రీ చాగ్లా ఉపన్యసించారు. అమెరికా ఇప్పుడు రక్షణ, భద్రతలకై వ్యయం చేస్తున్న 4600 మిలియన్ల డాలర్లలో నాలుగోవంతు ఖర్చు పెడితే ప్రపంచంలో పేదరికం లేకుండా పోతుందని ఆయన అన్నారు. ఇందువల్ల అమెరికాకు ఎక్కువ భద్రత కలగటమేకాక, ప్రపంచంలో శాంతి పెంపొందుతుందన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధంలో ప్రాధాన్యమున్న దేశాల మధ్యవున్న విభేదంకంటే ప్రజలలో కలవారికీ లేనివారికీ మధ్యగల భేదం ఎక్కువ ప్రధానమైనది. పేదరికాన్ని నిర్మూలించేవరకూ ప్రపంచంలో వైషమ్యాలు, సంఘర్షణలు వుంటూనే వుంటాయన్న సంగతిని అమెరికా సరిగ్గా గ్రహించలేదని తనకు నిజంగా అనుకొంటున్నాను.

### జనాభా సమస్య

ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ఇతర తీవ్ర సమస్యలు భారతదేశాన్ని కూడా ఎదుర్కొంటున్నాయి. వాటిలో ఒకటి వెనుకబడిన దేశాలలో జనాభా పెరుగుదల, ఈ సమస్య భారత దేశానికి అటంకాలు ప్రేలినంత ప్రమాదాన్ని తెచ్చిపెట్టగలదు. అందుకనే భారతదేశంలో సంతానని గ్రహాన్ని ప్రచారం చేస్తున్నాము. ప్రపంచంలో ప్రతి సెకనుకూ ఒక జీవిజన్మిస్తున్నట్లు మీకు తెలుసునా! ఈ లెక్కను పదిపదిహేనేండ్లలో ప్రపంచ జనాభా ఇప్పటికంటె 10 శాతం పెచ్చుతుంది. ఇంత జనాభాకు సరిపోయే ఆహారం ఈ ప్రపంచంలో వుంటుందా? కానిమనం ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నాం. కూడుబలుక్కున్నట్లు ఎవ్వరం నోరు మెదపటం లేదు. కుటుంబనియంత్రణ గురించీ, సంతాన నిగ్రహం గురించీ, మాట్లాడటం పెద్దమనిషి తంపా కాదను కొంటున్నారు.

### ఈ సారి యుద్ధం....

ప్రపంచాన్ని భయపెడుతున్న ఇంకొక సమస్య యుద్ధం ఎక్కడ వస్తుందోనన్నది. ఈ సారి యుద్ధం వస్తే అది సర్వనాశకమే అవుతుంది. అందులో గెలిచే వానికి లాభంచేకూరేదేమీ ఉండదు. ఎందుచేతనంటే దీని మీద గెలుపొందామని చెప్పుకోవటానికి ఏమీ మిగిలి వుండదు.

ఈ విషయాలన్నీ మనకందరికీ తెలిసినవే. అందరికీ బాధాకరంగావున్నవే. అయినా మనం ఇప్పుడు శాంతికి ఎన్నడూ లేనంత దూరాన వున్నాము. ఏ క్షణంలో ప్రపంచం సర్వనాశనం అవుతుందోనని ప్రజలు ఊపిరి బిగబట్టుకుని వుంటున్నారు. అని శ్రీ చాగ్లా అన్నారు.

## చిన్నరకం విద్యుత్ యంత్రాలు

### కేంద్రకమిపను కృషి

న్యూఢిల్లీ, మార్చి 17:— కొండవాగులనుండి జలవిద్యుత్తును ఉత్పత్తిచేయగల చిన్న చిన్న రకరకం యంత్రాలను రూపొందించుటకు కేంద్ర జలవిద్యుత్తు కమిషను 1956 లో కృషి ప్రారంభించిందని ఆంధ్ర నీటిపారుదల విద్యుత్తుశాఖ ఉపమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాతీ లోక్ సభలో యీరోజు శ్రీ హేమరాజ్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

కొలంబో ప్రణాళికకింద ఇండియా ప్రభుత్వం బ్రిటిష్ ఇంజనీరు శ్రీ ఆలన్ మాంక్ హౌస్‌ను ఇందుకు పిలిపించి యీ పనిలో నియోగించిందని, 1958 జూన్‌లో తన ఉద్యోగ కాలపరిమితి తీరిపోగానే ఆయన తిరిగి వెళ్ళిపోయారనీ అయితే, యీపని యింకా సాగుతూనే ఉందనీ శ్రీ హాతీ చెప్పారు.

8 లేక 5 కి. వాట్లను ఉత్పత్తిచేయగల టర్బైన్‌స్ తయారైందనీ కాని యింకా ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయగల యంత్రాలనుగూర్చి పరిశోధన జరుగుతున్నదనీ అందువల్ల ఈ యంత్రాలకు సంబంధించి ఎంతవుందో దీ ఇప్పుడే చెప్పడం సాధ్యంగాదనీ అన్నారు.

జలపాతాలన్నిటిని బట్టి 8 మొదలు 60 కిలోవాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి చేయగల యంత్రాలనుగూర్చి పరిశోధన జరుగుతున్నదనిఉపమంత్రివివరించారు.

కృష్ణాజిల్లా ముసునూరు అభివృద్ధి కేంద్రంలోని పల్లెర్లమూడి గ్రామంలో అభివృద్ధిశాఖ వుత్సవాలు ఈనెల 22, 23, 25 తేదీలలో జరుగుతవి.

## భూమిఆర్జిత శాసనానికి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 17: భూమి ఆర్జిత (ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ, సవరణ) బిల్లును రాష్ట్రపతి ఆమోదించారు. ఈ బిల్లు కలన ఇంతవరకు ఆంధ్ర ప్రాంతంలో అమల్లోవున్న భూమి ఆర్జితశాసనం తెలంగాణా ప్రాంతానికి కూడ వర్తిస్తుంది.

సంస్థలు విక్రయసంఘాల కార్యక్రమాల సమన్వయం, నిల్వ ఛార్జీలు గూర్చికూడ రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభ పరిశీలించారు.

ఆఖరురోజు సమావేశంలో మాట్లాడుతూ గిడ్డంగిసంస్థ పథకం సూచించినా దానిని ఆంధ్రకు సంబంధించి నంత వరకు ప్రభుత్వం అమలు జరుపగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

# బెరుబారి నిర్వివాద భారత ప్రాంతం: పాకిస్తాన్ కుఇవ్వతగదు

## పార్లమెంటులోని 23మందిసభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 17: బెరుబారీ యూనియన్లలో కొంత భాగాన్ని పాకిస్తాన్‌కు దఖలు పరచటానికి ప్రతిఘటిస్తూ ప్రతిపత్రాలకు చెందిన 23 మంది పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. సి. ఘటర్జీ నేతృత్వ సంయుక్త ప్రకటన చేశారు.

'బెంగాల్ విభజన అగాయతులు యిన్ని సంవత్సరాలుగా బెరుబారీ, భారత యూనియన్‌లోను, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోను నిర్వివాద ప్రాంతంగా ఉంటూ వచ్చింది. బెరుబారీ ప్రజలు, దేశంలో రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో పాల్గొన్నారు. వారిలో చాలామంది, విభజన జరిగిన వెంటనే పాకిస్తాన్‌లోని ఉత్తరజిల్లాల నుంచి అక్కడికి వచ్చి పేరారు. స్వయంకృషి ద్వారా తమకు తాము పునరావాస సౌకర్యాలు కల్పించుకొని, బెరుబారీ ప్రాంతాన్ని అక్కడి ఆర్థిక వ్యవస్థను బాగా అభివృద్ధి పరచారు. పాకిస్తాన్‌లోని కూచ్ బిహార్ మాదిరి, బెరుబారీ ఒక ద్వీపంగాగూడా లేదు.

పదివేలమంది ప్రజల ప్రాథమిక హక్కులకు ముప్పు తటస్థించనున్నది. అన్ని వర్గాల ప్రజలు, పశ్చిమ బెంగాల్ శాసనసభ ఏకగ్రీవంగా నిరసనలమీద నిరసనలు తెలుపుతున్నప్పటికీ బెరూబారీ బదలాయింపుకు పార్లమెంటులో ఒక బిల్లును తీసుకొనిరావాలని ప్రభుత్వం నిశ్చయించింది. ప్రస్తుత రాజ్యాంగక్రింద భారత ప్రాంతాన్ని దానధర్మం చేయటానికి పాకిస్తాన్‌కుగాని లేదా మరెదయినా పరాయిదేశానికిగాని సమర్పించుకోటానికి ఎట్లా పూనుకుంటారో రాజ్యాంగంలో నిష్ణాతులైన పెద్ద పెద్దలాయగ్గు సందేహం నెలబుచ్చారు' అని పార్లమెంటు సభ్యులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

దీనిపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, ఎ. జి. గోరే, త్రిదీబ్ చౌదరీ, ఎ. ఘోషాల్, ఎ. బి. వాజ్‌పేయీ, ఎస్. మహంతి, ఆర్. కె. ఖాదిల్కార్, బి. కె. గయ్‌క్వాడ్, భూపేశ్ గుప్తా, శ్రీమతి రేణూ చక్రవర్తి, కె. టి. కె. తంగమణి, పి. ఆర్. పటేల్ ఉన్నారు.

### జనసంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 17: బెరూబారీ యూనియన్‌ను పాకిస్తాన్‌కు దఖలు పరిచే బిల్లును ప్రతిపాదించవద్దని భారతీయ జనసంఘ కార్యవర్గం భారత ప్రభుత్వాన్ని కోరింది.

## గిడంగి రసీదులపై అప్పు మంజూరు

### ఉపసంఘం సిఫార్సు

హైదరాబాదు, మార్చి 17: గిడ్డంగి రసీదులు ఆధారంగా అప్పులిచ్చే విధానమును సులభం చేయాలని గిడ్డంగుల మహాసభ ఉపసంఘం సిఫార్సు చేశారు.

బ్యాంకులనుండి శీఘ్రంగా అప్పు లభించే మార్గాన్వేషణకు నియమించిన ఈ ఉపసంఘం రిజర్వు బ్యాంకుతో కలిసి ఈ విషయాన్ని పరిశీలించాలని సీటుబ్యాంకును కోరారు.

కేంద్ర గిడ్డంగి సంస్థ డైరెక్టర్ నిన్న సమావేశమై గిడ్డంగుల నిర్మాణమును చురుకుగా కొనసాగించాలని నిశ్చయించారు. కేంద్ర గిడ్డంగిసంస్థ అటా ఫలములో నూటికి పదివంతులకు వంటనే వసూలుచేయాలని తీర్మానించారు.

ఆహార ధాన్యముల నిల్వ, గిడ్డంగి

# ఆకాశవాణి

శనివారం, మార్చి 21

### హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 (విజయవాడ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 బాలానందం.

మ॥ 12-30 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1 కార్మికుల కార్యక్రమం 1-30 లలిత్ సంగీత్ 1-50 తె. వా. 2 వయోలిన్ 2-10 ఉ. వా. 2-20 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే).

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 నగరవాణి 7 తె. వా. 7-15 రూపకము (ఉర్దూ) 7-30 నేనున్నానుగా (ప్రసంగం) 7-40 కాశ్మీర్‌కీ ప్రగతి (హిందీ ప్రసంగం) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 విరామ సంగీతం 8-45 సుగం సంగీత్ 9 అం. వా. 9-15 ఉ. వా. 9-30 పర్వత నేని వీరయ్యచౌదరి 9-30 (ఢిల్లీ నుండి రిలే) 11 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

### హైదరాబాద్—బి

(42.03 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె.

మ॥ 12-30 ఎ వరె 2-10 వయోలిన్ 2-20 ఎ వరె.

సా॥ 6 ఎ వరె 6-15 గ్రామస్తుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్తుల కార్యక్రమం 7-30 ఎ వరె 9-15 నా బాటల్ రంగానుభవాలు 9-30 ఎ వరె 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7-0 తె॥వా॥ 7-15 కి. కె. సరోజ 7-45 సంగీత శిక్షణ 8-00 అం. వా. 8-15 హిందీ.

మ॥ 12-30 వనితావాణి 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 శాస్త్రీయ సంగీతము 1-50 తె. వా. 2-00 అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయోలిన్ 2-20 బొమ్మరిల్లు పిల్లలకార్యక్రమము.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్తుల కార్యక్రమము 7-00 తె. వా. 7-15 గ్రామస్తుల కార్యక్రమము 7-30 నేనున్నానుగా 7-40 ఫిల్మ్ సంగీతము 8 సి. కె. సరోజ 8-40 అరిపిరాల సత్యనారాయణమూర్తి 9 అం. వా. 9-15 వాక్చిత్రము (హైదరాబాద్ నుండి రిలే) (ఢిల్లీ నుండి రిలే) 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

### మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం, 7. తుదిప్పాడల్‌గళ్, 7-10 నేటి కార్యక్రమ వివరణ, (తమిళము), 7-15 త. వా. 7-30 మణక్కాల్ ఎస్. నటరాజ అయ్యర్, 8. మధురగీతం.

మ॥ 1-30 గానసమంజరి, 1-40 హిం. వా. 1-50 గీతమంజరి, 2. త. వా. 2-10 క్లారినెట్, 2-30 ఎమ్. ఎస్. బాలకుచాంబాళ్.

సా॥ 5-30 మణక్కాల్ ఎస్. నటరాజ అయ్యర్, 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ (తమిళము), 6-15 గ్రామ నిగప్చ్చిగళ్ (తమిళము), (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 లలితాభాను, 8. ఆర్. పట్టమ్మాళ్, వీణ, 8-40 వాద్య సంగీతము, సమయానుచిత, 8-45 నిలయ విద్వాంసులు, 9. సంగీతామృతం, 9-15 లలిత సంగీతం, 9-30 (ఢిల్లీ నుండి రిలే). 11. వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### మద్రాస్ (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వరె 7-00 వార్తలు 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వరె 8-00 అం. వా.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 1-00 కదంబం 1-30 అం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2-00 లలిత సంగీతం 2-1 పిల్లల కార్యక్రమము (తమిళము).

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-[illegible] పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6-00 అం. వా. 6-05 ఎ వరె 6-15 వి. హరిహర అయ్యర్ వయోలిన్ 7-00 తె. వా. 7-15 సంగీతమాల 7-30 కైదీ: నాటిక తమిళము 8.00 ఎ వరె 8-30 ఆర్. రాజగోపాలన్ 9-00 అం. వా. 9-25 వాద్య సంగీతము 9-30 పాశ్చాత్య సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

జూనా ఇన్హేలర్
జలుబుకు
అమ్మకందారులు సోభాచంద్
కెమిస్ట్ - P.O. 516, మదరాసు

మీరు నీరసముగా నున్నారా?



కొత్త జీవితమును, కొత్త శక్తిని, కొత్త సత్తువను, పరిపుష్టిని చేయగలిగిన క్రొత్త రక్తమును పొందండి. రాబోయే వ్యాధుల నుండి తప్పించుకోండి.

ఆలస్యము చేయకండి. స్వయంగా వెళ్ళి, ప్రత్యేక వ్యాధులలో గణనకెక్కి ప్రసిద్ధిచెందిన డాక్టర్ ఎ. ఆర్. రాజపుట్‌ను కలుసుకోండి. వరములు బలహీనత, వరముల పటుత్వము తగ్గిపోవుట, నిస్సత్తువ, చిన్నతనములోనే ముసలితనమును పొందుట పైన్నుమరియు అన్ని ఇతర దీర్ఘకష్టకరమయిన, వ్యాధులు మగవారికీ, ఆడవారికీ కూడ పూర్తి బాధ్యతతో నివారింపబడును. చికిత్స యావత్తూ అతి రహస్యముగ ఉంచబడును.

ఔషధములతోనే గాకుండ వరముల బలహీనతకు వెంటనే గుణము నిచ్చుటకు గాను ఎలక్ట్రిక్ మిషను ద్వారా కూడ చికిత్సచేయబడును. సంప్రదించు వేళలు:
ఉ॥ 8 నుండి మ॥ 1 వరకు
సా॥ 5 నుండి రా॥ 9 వరకు.

రాజపుట్ క్లినిక్
నెం. 13. ఎల్లీస్‌రోడ్, మౌంటురోడ్డు,
(రవుండ్‌టానాకు సమీపమున)
మద్రాసు-2.

శూలహరిణి
పరిణామశూలలకు
లేక
కడుపు నొప్పులకు
For (Gastric & Duodenal Ulcers)



ప్రసిద్ధిగాంచిన దివ్య ఔషధము. పైశూలహరిణి కనిపెట్టినవారుమరియు కడుపు నొప్పులకు పెనిసిలిన్లుఅయిన డాక్టర్ పి. సుబ్రహ్మణ్యంగారు 1959 మార్చి నెలలో యీ క్రింది విధంగా సుకాం చేసెడు రాజమండ్రి: 20 వ తేది-నాగమల్లి అప్పాయిగారి సత్రం.
విజయవాడ: 22 వ తేది-శేషయ్య అంయిలుగారి సత్రం.
విజయవాడ: 24 వ తేది-[illegible] గవర్నరుపేట.
పాలకొల్లు: 26 వ తేది-[illegible] మెయిన్ రోడ్డు.
గుంటూరు: 28 వ తేది-శ్రీ కృష్ణ లంచ్ హోమ్, స్టేషన్ రోడ్డు.
కొనాలి: 29 వ తేది-శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రం.
హెడ్ ఆఫీసు: అనుభవ వైద్యశాల, నెల్లూరు-2.
—SWASTIK

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna
The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St, Madras-1. Editor: S. Sambha Prasad